Published from Ananthapuramu
RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




లోపలి పేజీలో
రైతులు ఆత్మహత్యలు చేసుకున్నాక నీళ్లు వదులుతారా

అనంతపురము ANANTHAPURAMU
సంపుటి:02 | సంచిక:289 | గురువారం | జూలై 17, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.02 | Issue No.289 | Thursday | 17 July 2025 | Editor: K.Purushothamakumar | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# రామచంద్ర మహాప్రభో ఏమిటయ్యా నీ లీలలు?




రేషన్ బియ్యం డాన్
రామచంద్రుడుకు ఎదురే లేదా?
జోరుగా నూజివీడు నియోజకవర్గం
లో రేషన్ అక్రమ రవాణా
నాలుగు మండలాల నుంచి రేషన్
బియ్యం అక్రమంగా తరలింపు
మారింది ప్రభుత్వమే రేషన్
దందాకు అడ్డే లేదు..

అధికారుల్లో రామచంద్రుడుకి అంతా పలుకుబడి
ఉందా ...ఉండే ఉంటది...
అతగాడికి అడ్డొస్తే ఎవడైనా ఖతమేనా?
పోలీస్ అధికారులు సైతం రామచంద్రుడి
అడుగులకు మడుగులు ఒత్తాల్సిందేనా..?
ఆ ముడుపుల కోసం అడ్డదిడ్డంగా వ్యవహారి




స్త్రారా...బెదిరింపులలో పోలీస్ అధికారుల
పాత్ర ఉందా?

(మత్తె బాబీ ప్రజాభూమి స్పెషల్ కరెస్పాండెంట్ ఏలూరు నుంచి)

ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా జోరుగా సాగుతోందనే బహిరంగ ప్రచారం జరుగుతోంది.గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా సాగిన రేషన్ బియ్యం దందా కూటమి ప్రభుత్వంలోను యధావిధిగానే కొనసాగుతుండడం విశేషం.

మిగతా 2లో








# చంటి ...ఓ చంటి ఏమిటీ చిత్రం..

పక్కాగా ప్లాన్ లేకుండా పనులు చేయించుకు
నేలా ...
తమరికి పైసలు ముట్టజెబితే చాలా..
కార్పొరేషన్ కు ఫీజు చెల్లించాల్సిన అవసరం
లేదంటారా..
ఓహో తమరు తెలుగుదేశం పార్టీ నాయకులు గా..
కూటమి ప్రభుత్వం ఉంది గా ఇక ఎన్ని అక్రమ
కట్టడాలకయిన అండగా ఉండొచ్చు లే...
నాడు వైసీపీ వారు అదే చేశారు...
నేడు తమరు అదే చేస్తున్నారు..
వేయి పడగలకు నేడు వీలు లేదుగా...
ఇక కృష్ణలంక 21 వార్డు చంటి అడ్డా నేనా..
అక్కడికి నిర్మాణాలను ఇక అడ్డుకోవడం
అవ్వదు గా..
అవునులే అంతా అమిత్6 ఉంటే అడిగేవా
రెవరులే..
కృష్ణ లంక కట్టడాల మాయాజాలం
మాములుగా లేదుగా...
చంటెన్న చూస్తున్న ఆ బిల్డింగ్
చిత్రాలే మిటో చూద్దాం.

పూర్తి వివరాలు
వచ్చే సంచికలో..




# కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం చంద్రబాబు భేటీ



అమరావతిలో బ్యాడ్మింటన్, వాటర్
స్పోర్ట్స్ హబ్
రుపతితిలో స్పోర్ట్స్ అథారిటీ శిక్షణా
కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరిన
సీఎం చంద్రబాబు
రాష్ట్రంలో స్పోర్ట్స్ ఎకో సిస్టం ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి

2



2

జమ్ము కశ్మీర్‌కు రాష్ట్రహోదా
పునరుద్ధరించండి
- మోదీకి రాహుల్, ఖర్గే లేఖ



## ఆ విషయం చర్చకు రాలేదు

చంద్రబాబుతో భేటీ
అనంతరం మీడియాతో రేవంత్ రెడ్డి!



## పోలీసులపైనా తప్పుడు కేసులా? వైసీపీ అధినేత జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి: పోలీసులపై తప్పుడు కేసులు పెట్టి కూటమి ప్రభుత్వం వేధిస్తోందని YCP చీఫ్ జగన్ మండిపడ్డారు. 'మాట వినని అధికారులను అరెస్ట్ చేయిస్తున్నారు. సీనియర్ ఐపీఎస్లు PSR ఆంజనేయులు, సంజయ్, సునీల్, కాంతిరాణా, విశాల్ గున్నీపై తప్పుడు కేసులు బనాయించారు. 8 మంది డీఎస్పీలను సస్పెండ్ చేశారు. వందల మంది పోలీసులను వీఆర్కు పంపారు. కొందరు పోలీసులు నీచపు పనులు చేయలేక రాష్ట్రం నుంచి వెళ్లిపోతున్నారు' అని విమర్శించారు

# ఆహా ఈ టిపిఓ గారు ఎంత మంచివారో కదా...?

అనుమతులు ఎంత చక్కగా అమలు
పరిచారోగా...
ప్లాన్ పక్కాగా ఈ బిల్డింగ్ కు
ఉన్నట్లేనా...
ఆ ఉండే ఉంటదిలే లేదంటే మేడమ్
తప్పును ఒప్పుకోదుగా...
అసలు సిటీ ప్లానర్ అయితే చాలా
నిక్కచ్చిగా ఉంటాడంటా...?
పురపాలక కమిషనర్ కు కూడా ఫైల్
చక్కగా పంపారట..

అందుకే ఆ యజమాని అమ్మ్యామ్యా
ఇచ్చారని అంటున్నారోచ్...
అన్ని అనుమతులున్నా అక్షరాల లచ్చలు
ఇచ్చకోవాలని అంటున్నారోచ్...
ఇదేమి రాజ్యం రా అయ్యా అంటుంటే ..
విజనరి ముఖ్యమంత్రి కే కొత్త విజన్
చూపిస్తున్నారనే టాక్ వస్తుంటే...
ఇలాంటి అధికారులు అమరావతిలో
ఉంటే బాగుండేదని గుసగుసలు
వినిపిస్తున్నాయోచ్..

కొమ్ముల వల సెంటర్ అంబికా టీ స్టాల్
పక్కన కొత్త బీల్డింగ్ ఎంత బాగుందో ...!
ఇదేమరి బెజవాడ పశ్చిమ నియోజకవర్గ
టౌన్ ప్లానింగ్ అధికారుల గొప్పతనం
మరీనూ...
చూతము రారండి ఈ అందమైన
నిర్మాణాలు...
ఇంకా ఉందండోయ్ చాలానే..

(రామమోహన్ రెడ్డి)

నవ్వి పోదురు గాక నాకేల సిగ్గు అన్న చందాన నాలుగు కాసుల కోసం అక్రమంగా కడుతున్న బీల్డింగ్ నిర్మాణాల ను ఆపవలసిన అధికారులు అవైపు కన్నెత్తి చూడకుండ ఉంటున్నారనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.అమరావతి రూపశిల్పీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజధాని అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో రాజధానికి అనుసంధానం గా ఉన్న విజయవాడ నగరం కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. అందులో భాగంగా అనేక నిర్మాణాలు చేపడుతూ ఉన్నారు. అయితే ఏ నిర్మాణం ఎలా చేపట్టాలనే విధి విధానాలు రూపొందించి అందుకు తగ్గ అనుమతులు ఇవ్వడానికి కార్పొరేషన్ పరిధిలో పట్టణ ప్రణాళిక విభాగం అనేది ఉంది.

మిగతా 2లో



## ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో సీఎం చంద్రబాబు భేటీ

న్యూఢిల్లీ:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం నాడు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా జరిగిన ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పోలవరం ప్రాజెక్టు, గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి అంశాలతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి కేంద్రం నుంచి అదనపు నిధుల కోసం చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది.ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా పాల్గొన్నారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన ఆర్థిక నష్టాలను 16వ ఆర్థిక సంఘం దృష్టిలో ఉంచుకుని నిధుల కేటాయింపులో పరిగణనలోకి తీసుకోవాలని చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం మరింత మద్దతు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సంపాదకీయం

## పిఠాపురం వర్మ ఇన్ బిగ్ ట్రబుల్స్!



పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అంటూ పవన్ గెలిచిన కొత్తల్లో ఒక్కటే హంగామా చేశారు. అలా పిఠాపురం లాంటి ఒక సాధారణ అసెంబ్లీ నియోజకవర్గం స్టేట్ వైడ్ ఫ్యామస్ అయిపోయింది. పిఠాపురంలో ఎవరు ఎమ్మెల్యే ఏమిటి అక్కడ రాజకీయం అన్నది 2024 ముందు దాకా జనాలకు పెద్దగా తెలిసేది కాదు. అంత కూలెస్ట్ అండ్ పీస్ ఫుల్ నియోజకవర్గంగా ఉండేది. అయితే అక్కడ నుంచి పోటీ చేసింది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. దాంతో పిఠాపురం సైతం కలర్ ఫుల్ గా మారిపోయింది. పొలిటికల్ గా ఎపుడూ హాట్ హాట్ టాపిక్స్ తో ఉంటోంది. అలాంటి పిఠాపురంలో టీడీపీకి రాజు లాంటి మాజీ ఎమ్మెల్యే వర్మ ఉన్నారు. ఆయన 2024లో ఎమ్మెల్యే కావాలి. కానీ రాలేదు. దానికి కారణం కూటమి పొత్తులు రాజకీయాలు. ఇలా అన్నీ కలసి వర్మను సైడ్ బెంచ్ కి నెట్టేశాయి.పోనీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అయినా ఎమ్మెల్సీ దక్కిందా అంటే అదీ కూడా లేదు. ఇక ఎమ్మెల్సీ తప్ప వేరే వరం కోరుకోమని టీడీపీ అధినాయకత్వం వర్మకు స్పష్టంగానే చెప్పింది అని అంటున్నారు. దాంతో మరింతగా పిఠాపురం వర్మ డీలా పడిపోయారని అంటున్నారు. ఇక ఎప్పటికీ చట్ట సభకు వెళ్ళడం అన్నది జరిగే విషయం కాదా అని ఆయన అనుచరులు కూడా తెగ ఫీల్ అవుతున్నారని భోగట్టాలు ప్రచారాలు సాగుతూండేవి. అయితే వాటిలో నిజం ఉందని ఏకంగా కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ హాట్ కామెంట్స్ చేశారు. వర్మ ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్నారని కూడా కుండబద్దలు కొట్టేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీని బతికించుకోవాలని జ్యోతుల నవీన్ సూచించడం విశేషం. అంతే కాదు కొద్ది రోజులు ఆలస్యం అయినా వర్మకు సముచిత స్థానం ఇచ్చేందుకు అధినాయకత్వం సిద్ధంగా ఉందని జ్యోతుల నవీన్ చెప్పారు. ఇదంతా జరగాలీ అంటే టీడీపీ క్యాడర్ ఎవరూ ప్రలోభాలకు లొంగకూడదని ఆయన చెప్పుకొచ్చారు. సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో పిఠాపురంలో నిర్వహించిన సభలో జ్యోతుల నవీన్ చేసిన ఈ కామెంట్స్ ఇపుడు పెద్ద ఎత్తున చర్చనీయాంశం అయ్యాయి. వర్మ ఇబ్బందులు ఏమిటో నవీన్ చెప్పకపోయినా అందరికీ తెలిసిందే అని అంటున్నారు. అక్కడ జనసేన పాతుకుని పోవాలని చూస్తోంది. జనసేన బలపడాలి అంటే వర్మ జోరు తగ్గించాలని అంటున్నారు. అందుకే ఆయనకు పెద్ద పదవులు రావడం లేదు అన్నది ఆయన అభిమానుల అనుచరుల మాటగా ఉంది. అయితే జ్యోతుల నెహ్రూ ఈ విషయం ఏకంగా బహిరంగంగా చెప్పడం విశేషం. ఏ పార్టీలో అయినా అసంతృప్తి ఉంటుంది. నేతలు తమకు చాన్స్ రానపుడు నిరాశలో ఉంటరు. అయితే దాని మీద ప్రచారాలు చేస్తూ మీడియాలో వార్తా కథనాలు వస్తాయి. అబ్బే అలాంటిది లేదు అని చెప్పాల్సిన బాధ్యత పార్టీ నేతలది. కానీ మా వర్మ ఇబ్బందుల్లో ఉన్నారని ఏకంగా జిల్లా పార్టీ ప్రెసిడెంటే చెప్పారూ అంటే ఆ అసంతృప్తి చాలా పెద్దదే అని అనుకోవాలి. అంతకంటే ముందు పిఠాపురంలో టీడీపీ వర్సెస్ జనసేనగా సాగుతున్న రాజకీయంలో ఇదొక భాగం అనుకోవాలి. ఏది ఏమైనా వర్మ బిగ్ ట్రబుల్స్ నుంచి ఎపుడు బయటకు వస్తారు ఆయనకు ఇవ్వబోయే పదవి ఏమిటి, ఆయన ఆ పదవితో సంతృప్తి చెందుతారా ఇక పిఠాపురంలో జనసేన టీడీపీల మధ్య గ్యాప్ అనేది లేదు అన్న మాట వినిపిస్తుందా ఇవన్నీ ప్రశ్నలే జవాబుల కోసం వేచి చూడాల్సిందే.

## రామచంద్ర మహాప్రభో ఏమిటయ్యా నీ లీలలు?

మొదటిపేజీ తరువాయి

ఏ ప్రభుత్వం ఉన్నా ఈ అక్రమ రవాణాలో రామచంద్రుడి ప్రధాన పాత్రధారులు మాత్రం ఉండి తీరతారని చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.పోలీసు రెవెన్యూ అధికారుల సహకారంతో గత ఆరేళ్ల నుంచి ఈ బియ్యం అక్రమ రవాణా సాగుతుందన్న ప్రచారం సాగుతోంది.

**పక్కాగా బియ్యం సేకరణ**

రేషన్ బియ్యం అర్హత ఉన్న లబ్ధిదారుల నుంచి కొందరు రేషన్ షాప్ డీలర్లు కేజీ 12 నుంచి 15 వరకు డిమాండ్ ను బట్టి కొంటున్నారనేది బహిరంగ సత్యం. వాటిని 15 నుంచి 18 వరకు ఈ రైస్ డాన్ రామచంద్రుడి దళారులు కొనుగోలు చేస్తారనేది అక్కడి ప్రజల నుంచి సమాచారం. ఆగిరిపల్లి,నూజివీడు ముసునూరు,చాట్రాయి మండలాల నుంచి ఈ బియ్యం కొనుగోలును మండలానికి ఒకరు చెప్పిన నలుగురు పర్యవేక్షిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారి నుండి ఈ రైస్ డాన్ రామచంద్రుడు 20 నుంచి 22 రూపాయలకి కొనుగోలు చేసి 27 రూపాయలకు ఎగుమతి చేస్తున్నట్టుగా ప్రచారంలో ఉంది.

**ఒక నియంతలా....రౌడీలా?**

సాధారణంగా రేషన్ డీలర్ల షాపుల నుండి ఈ రేషన్ బియ్యాన్ని కోళ్ల ఫారాలు యజమానులు వారి అవసరార్థం కొనుగోలు చేస్తూ ఉంటారనేది అందరికి తెలిసిన విషయమే.అయితే ఆ రేషన్ డీలర్లను సైతం ఒక నియంతలా... రౌడీలా అమ్మితే తమకే అమ్మాలని లేదా అధికారులచే దాడులు చేయిస్తామని బెదిరిస్తున్నట్లు కూడా సమాచారం ఇక చేసేదేం లేక రేషన్ డీలర్ల సైతం ఈ రైస్ డాన్ రామచంద్రుడి అనుచర దళారులకే అమ్ముతున్నట్లు ప్రచారంలో ఉంది.

**దళారులకు సొమ్ము ఎగవేత, బెదిరింపులు**

అక్రమ బియ్యం కొన్న రామచంద్రుడు దళారులకు సొమ్ము ఎగవేత చేయడం ఆపై పోలీసు అధికారులతో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు బనాయిస్తామని బెదిరింపులు కూడా చేయిస్తున్నట్లు బాధితులు ద్వారా తెలుస్తోంది, ఎక్కడో చాట్రాయి మండలంలో రామచంద్రుడి దళారులు గోడ మీద పిల్లి (గోపి), మంకొల్లు మధనమధు తమకు రావలసిన బకాయి సొమ్ము నిమిత్తం రామచంద్రుడి రేషన్ బియ్యం బండిని ఆపగా వెనువెంటనే రంగంలోకి దిగిన ఓ పోలీస్ అధికారి,ఆపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అక్రమ కేసు నమోదు చేస్తామని బెదిరింపులు చేయడం , రేషన్ డాన్ రామచంద్రుడి కోసం ఖాఖీ లు కూడా తమ వృత్తిని పణంగా పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కాకినాడ పోర్టుకు పెద్ద ఎత్తున తరలింపు**

ఇలా కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని పెద్ద లారీల్లో లోడ్ చేసి కాకినాడ పోర్టుకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది ఇలా వెళ్లే ప్రతి లారీ ముందు ఒక కారు ఎస్కార్ట్ గా వెళుతూ మార్గమధ్యంలో ఎవరికి ఇవ్వాల్సిన సొమ్ములు వారికి చెల్లిస్తూ ఉంటారని వినికిడి.ఇలా మొత్తంగా రామచంద్రయ్య లీలలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుండడం విశేషం .

**నెరవేరని కూటమి ప్రభుత్వ లక్ష్యం**

ఎన్నో ఆశయాలతో లక్ష్యాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వ లక్ష్యాలకుఈ రేషన్ బియ్యం మాఫియా తూట్లు పొడుస్తుందనే చెప్పాలిపేదవారికి చెందవలసిన ఈ రేషన్ బియ్యం విషయంలో కూటమి ప్రభుత్వం పెద్దలు ఎంత కఠినంగా వ్యవహరిస్తున్నప్పటికీ కొంతమంది అవినీతి అధికారుల తీరుతో రేషన్ బియ్యం డాన్ రామచంద్రుడి లాంటి వారి అక్రమ చర్యలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది, ఇప్పటికి కొంతమంది నిజాయితీగల పోలీస్,రెవెన్యూ,విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించినప్పటికీ పైస్థాయి అధికారుల ఒత్తిడి చేత అవి కాస్త తూతు మంత్రంగా జరుగుతుండడం ఇటువంటి రామచంద్రుడు లీలలకు అదుపు లేకుండాపోయింది ఏదేమైనాప్పటికీ ఇటువంటి వారిపట్ల కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని పేదవారికి చెందవలసిన బియ్యాన్ని వారికి అందేలా చూడాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

## ఆహా ఈ టిపిఓ గారు ఎంత మంచివారో కదా...?

మొదటిపేజీ తరువాయి

కేవలము ఈ నిర్మాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసేందుకు ఒక అధికార వ్యవస్థ ను ఏర్పాటు చేసి హాయిగా ఏసీ గదుల్లో కూర్చో బెట్టి లక్షల రూపాయలు జీతాలు చెల్లిస్తున్నారు.అయితే ప్రభుత్వం ఇచ్చే జీతం సరిపోక ఎంత బాధలు పడుతున్నారో తెలియదు గాని నిర్మాణాలను సక్రమం చేయాల్సిన ఈ అధికారులు అక్రమం చేస్తూ అప్పనంగా దోచుకుతింటున్నారు.అందుకు నిదర్శనం గా నిర్మిత మైన ,నిర్మితమైన కట్టడాలను చూస్తే అట్లే అర్థమవుతుంది. ముఖ్యంగా బెజవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వన్ టౌన్ కొమ్మలవల సెంటర్ అంబికా టీ స్టాల్ పక్కన నిర్మాణం చూస్తె సంబందిత టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు అట్లే అర్దవుతుంది. ఈ నిర్మాణం ఒక్కటే నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయి మిగిలిన నిర్మాణాలు సక్రమమా అంటే పరిశీలిస్తే వీరి అవినీతి బాగోతం బైట పడుతుంది. మరి పరిశీలించాల్సిన పై అధికారులు పక్కదారి పడుతున్నారనే చెప్పాలి.విజిలెన్స్ అధికారులా అంటే వారు కూడా ఈ సమాజంలో ఒక భాగం కాబట్టి ఈ అవినీతి లో వారు కూడా కొంత భాగం పంచు కోకుండా ఎందుకు మౌనంగా ఉంటారన్న ఆరోపణలు లేక పోలేదు.అలా కాకపోతే ఈ స్థాయిలో అవినీతి జరుగుతున్నా అటు వైపు కన్నెత్తి చూడలేని దౌర్భాగ్య స్థితిలో కార్పొరేషన్ ప్రజలు బ్రతుకుతున్నారంటే ఎవరిని నిందించాలా అర్థం కాని పరిస్థితి. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో కళ్లెదుటే ఇంత అన్యాయం జరుగుతుందని పత్రికలు ఘోషిస్తున్న నేరుగా ఫిర్యాదులు ఇస్తున్న పట్టించుకున్న పాపాన పోలేదన్నది అక్షర సత్యం గా నిలుస్తోంది. సమ సమాజ స్థాపనలో క్రియాశీలకంగా ఉండాల్సిన వ్యవస్థలు గాడి తప్పినప్పుడు ఆ లోపాలను ఎత్తి చూపి మార్గ నిర్దేశించాల్సిన నాలుగో స్తంభం అయిన పత్రికా వ్యవస్థ లోప భూయిష్టంగా ఉండడం రోజు రోజుకు పత్రికా విలువలను దిగజార్చే పనికిమాలిన వ్యక్తులు ఈ వ్యవస్థలోకి చొర బడడం కారణంగా ప్రబుత్వ అధికారులు కూడా పనికిమాలిన దర్మానికి ఒడిగట్టి నీతి న్యాయం ధర్మమన్నవి అంగడిలో సరుకులు గా మార్చి వారి సంచులు నింపుకొనే పనిలో నిమగ్నమయ్యారని చెప్పక తప్పడం లేదు.ఇలాంటి పరిస్థితుల్లో పురపాలక కమిషన్ అయిన ఈ అవినీతి అక్రమాలపై చర్యలు చేపట్టి భాద్యులపై చర్యల తీసుకుంటారన్న ఆలోచన చేయాల్సి వస్తోంది.

## కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయతో సీఎం చంద్రబాబు భేటీ

ఢిల్లీ: అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణానదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు విస్తృత అవకాశాలున్నాయని భేటీలో సీఎం వివరించారు.

క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనల్ని మంత్రిత్వశాఖకు పంపినట్టు సీఎం కేంద్రమంత్రికి తెలిపారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు వెల్లడించారు. తిరుపతి, రాజమహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు, గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు రూ.170 కోట్లు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని అన్నారు.

రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు సీఎం వెల్లడించారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2025ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియచేశారు. విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో అత్యుత్తమ క్రీడా వేదికలపై వీటిని నిర్వహిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

## జమ్ము కశ్మీర్ కు రాష్ట్రహోదా పునరుద్ధరించండి

న్యూఢిల్లీ: జమ్ము కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంయుక్తంగా ఓ లేఖ రాశారు. అలాగే రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో లద్దాఖ్‌ను చేర్చే అంశాన్ని బిల్లులో పొందుపర్చాలని కోరారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ఐదేళ్లుగా ప్రజలు కోరుతున్నారని చెప్పారు. వారి కోరిక చట్టబద్ధమైనదే కాకుండా రాజ్యాంగ, ప్రజాస్వామ్య హక్కు అని ప్రధానికి రాసిన లేఖలో ఖర్గే, రాహుల్ పేర్కొన్నారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర హోదా కల్పించిన ఉదంతాలు ఉన్నాయే తప్ప స్వాతంత్ర్యం వచ్చాక ఓ రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చలేదన్నారు. జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నట్లు అనేకమార్లు చెప్పిన ప్రభుత్వం, 370 అధికరణపై జరిగిన విచారణ సందర్భంగా సుప్రీం కోర్టుకు ఇదే విషయం చెప్పినట్లు ఖర్గే, రాహుల్ గుర్తుచేశారు. అందువల్ల పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించే బిల్లు తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వారు చెప్పారు. జులై 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో జమ్ముకశ్మీర్ రాష్ట్రా హోదా పునరుద్ధరణ అంశంతో పాటు పహల్గాం ఉగ్రదాడి, బిహార్ ఎన్నికల ఓటర్ జాబితా సవరణ అంశాలను లెవనెత్తాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే కేంద్రానికి లేఖ రాసింది.

## ట్రంప్ వ్యాఖ్యలపై నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలి: జైరాం రమేశ్

**భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని పదేపదే అంటున్న ట్రంప్**

**21న పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో మోదీ సమాధానం చెప్పాలన్న జైరాం**

**ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కాంగ్రెస్ నేత**

న్యూఢిల్లీ:భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 23 సార్లు చెప్పారని, రానున్న శీతాకాల సమావేశాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ అంశంపై సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరామ్ రమేశ్ డిమాండ్ చేశారు.భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పం దానికి తానే కారణమని డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెబుతున్నారు. ఈ నెల 21న పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్న తరు ణంలో కాంగ్రెస్ అధికార పార్టీ పై ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. "భారత్-పాక్ మధ్య అణు యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ పదేపదే చెబుతున్నారు. ఇప్పటికి 23 సార్లు ఆయన ఆ మాట చెప్పారు. రానున్న శీతాకాల సమావేశంలో రాజ్య సభ, లోక్‌సభ లలో ప్రధానమంత్రి దీనిపై సమాధానం చెప్పాలి. దేశ ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకోవాలనుకుంటున్నారు" అని జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

## ఆ విషయం చర్చకు రాలేదు

న్యూఢిల్లీ:కేంద్ర జలశక్తి శాఖ మంత్రి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశం అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో బనకచర్ల అంశంపై చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల విషయంలో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు అధికారులు, ఇంజినీర్లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తామనే ప్రతిపాదన ఈ సమావేశంలో రాలేదని ఆయన తేల్చి చెప్పారు. అలాంటి ప్రతిపాదనే రానప్పుడు దానిని ఆపాలనే చర్చ కూడా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని కూడా ఆయన స్పష్టం చేశారు.గతంలో కేసీఆర్ తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే ఈ సమావేశం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని, కేవలం సమన్వయకర్త పాత్ర మాత్రమే పోషించిందని ఆయన పేర్కొన్నారు.

**టెలిమెట్రీలకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించింది: తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

అన్ని రిజర్వాయర్లు, కాలువల వద్ద టెలిమెట్రీలను ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన టెలిమెట్రీలను ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపిందని ఆయన అన్నారు.కృష్ణా నదీ జలాల వినియోగం లెక్కలపై అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. టెలిమెట్రీలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని, కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయిస్తుందని ఆయన తెలిపారు. టెలిమెట్రీల ఏర్పాటుపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో టెలిమెట్రీలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.

## జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్)

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖ యూనిట్ పూర్తి కార్యవర్గాన్ని విశాఖ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేఎం కీర్తన్, జేవికె అప్పలరాజులు బుధవారం ప్రకటించారు. వి.జె.ఎఫ్. ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో భవిష్యత్తులో విశాఖ యూనిట్ సభ్యుల సంక్షేమానికి చేపట్టబోయే కార్యక్రమాలు, యూనిట్ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. గ్రేటర్ విశాఖలో జాప్ యూనియన్ ను బలమైన యూనియన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు కీర్తన్, అప్పలరాజు లు నూతన కార్యవర్గ సభ్యులనుఘనంగా సత్కరించారు.

## విద్యుత్ స్మార్ట్ మీటర్ల ను వ్యతిరే కించండి : సీపీఐ

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం సామాన్య , పేద.మధ్య తరగతి వర్గాలపై అధిక భారం పడే స్మార్ట్ మీటర్ల బిగింపు ను వ్యతిరేకించాలని సీపీఐ పార్టీ కర పత్రాల ద్వారా ప్రచారాన్ని ప్రారంభించింది. బుధవారం సీపీఐ నాయకులు , కార్యకర్తలు కొత్త గాజువాక పెట్రోల్ బంక్ , కూరగాయల మార్కెట్ , బి.సి.రోడ్ లో ప్రచారాన్ని కొన సాగించింది . ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపుతో ప్రజలపై అదనపు భారం పడే అవకాశం ఉందని అన్నారు. ప్రజ లంతా స్మార్ట్ మీటర్ల ను వ్యతిరే కించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్య వర్గ సభ్యురాలు కె. వనజాక్షి , నాయకులు జి. ఆనంద్ ,కె.అచ్యుత రావు , పి. దుర్గా రావు , పల్లేటీ పోలయ్య , ఈశ్వర్ రావు , పిల్లా పద్మ పాల్గొన్నారు.

## గంగవరం పోర్టు-ఎన్‌హెచ్16 రోడ్డు పనులు వేగవంతం చేయాలి

### ఎన్‌హెచ్ఏఐ చైర్మన్‌ను కలిసిన ఎంపీ భరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖపట్నం నుంచి గంగవరం పోర్టును ఎన్‌హెచ్-16తో కలిపే రహదారి ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేసి నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరుతూ విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌ను మంగళవారం న్యూఢిల్లీలో కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తుంగ్లాం మార్గంలో గంగవరం పోర్టు-ఎన్‌హెచ్16 కనెక్టివిటీ కోసం ఇప్పటికే డీపీఆర్ సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వ నిష్క్రియ వల్ల ఇది అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందన్నారు. దీనివల్ల విశాఖలో ట్రాఫిక్ సమస్యలు పెరిగి, కార్గో రవాణా ఆలస్యం అవుతూ, పోర్టు ఆధారిత అభివృద్ధికి అడ్డంకిగా మారిందన్నారు.ఈ రహదారి ప్రాజెక్టు ప్రధానమంత్రి గతి శక్తి ప్రణాళికకు అనుగుణంగా, జాతీయ ప్రాధాన్యత కలిగినదని ఎంపీ శ్రీభరత్ అన్నారు. “పోర్టు ద్వారా రోజూ వెళ్లే ట్రక్కుల సంఖ్య 2,500 నుంచి 6,000కు పెరిగే అవకాశముండడంతో, ఇప్పటి మౌలిక సదుపాయాలు సరిపోవు. కొత్త రూట్‌ని వెంటనే మంజూరు చేసి పనులు ప్రారంభించాలి” అని తెలిపారు.పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ రహదారి వల్ల గాజువాక మాదిరిగా ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాలపై రద్దీ తగ్గుతుంది. పరిశ్రమల మధ్యుగా వెళ్లే మార్గం వల్ల ఇళ్ల కూల్చివేతలు ఉండవని, ప్రాజెక్టు త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని వివరించారు. విశాఖను తూర్పు తీరంపై ఉన్న ముఖ్యమైన పారిశ్రామిక, లాజిస్టిక్ కేంద్రంగా తీర్చిదిద్దాలంటే ఈ ప్రాజెక్టు అవసరమన్నారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఎన్‌హెచ్ఏఐ చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్, ప్రాజెక్టును ప్రాధాన్యతతో పరిశీలించి త్వరలో మంజూరు చేయాలని హామీ ఇచ్చారు.

## విఎంఆర్డిఏ మాస్టర్ ప్లాన్ పై సలహాలు, సూచనలు పై జరిగిన సమావేశంకు హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




వి ఎం ఆర్ డి ఏ 20041 మాస్టర్ ప్లాన్ కు సంబంధించిన సూచనలు ,సలహాలకు సంబంధించిన అంశాలపై జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వన్ టౌన్ మరియు దక్షిణ నియోజకవర్గం లో పలు ప్రాంతాల రహదారుల విస్తరణకు సంబంధించిన అంశాలపై చైర్మన్ మరియు కమిషనర్ కు సలహాలు, సూచనలతో పాటు వినతి పత్రము ను అందజేశారు. ఈ సందర్భంగా కనకమహాలక్ష్మి ఆర్చి నుంచి బీచ్ రోడ్ వరకు రోడ్డు విస్తరణతో పాటు ఇతర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వి ఎమ్ ఆర్ డి ఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ , కమిషనర్ విశ్వనాథ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు...

## రోషన్ కుమార్ ఆదేశాలు బేకాతరు

### చింతలపూడి శాసనసభ్యులు ఆదేశాలు ఉత్తుత్తి మాటలే

### చోటామాట నాయకులు ఎదిరించే పరిస్థితి

ప్రజాభూమి, కామవరపుకోట

మట్టి తోలుకాలకు ఎక్కడికక్కడ బహిరంగంగా జరుగుతున్న పట్టించుకునే నాధుడు లేదు. మండలంలో మనల్ని ఆపే వాడెవడు ఎవడు ఎవడు అంటూ పిచ్చలవిడిగా తోలకాలు సాగిస్తున్నారు. అధికార ఘనం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. అధికారుల పరిస్థితి కరవమంటే కప్పకు కోపం వదలమంటే పాముకు కోపం అనే విధంగా ఉంది. కింద నుండి పై వరకు ఒకే విధంగా ఉండడంతో ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. చోట మాట నాయకులు ఎదిరించే పరిస్థితి నెలకొంది. ఆయన ఆదేశాలు బీకాత్ర చేస్తున్నారు.ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గంలో అక్రమంగా మట్టి,ఇసుక, పిడిఎస్ బియ్యం ఎక్కడ అక్రమంగా రవాణా జరుగుతున్న వాటిపై వెంటనే కేసులు కట్టాలని రెవెన్యూ శాఖని, పోలీస్ శాఖను, ఎక్సైజ్ శాఖలకు ఆదేశాలిచ్చిన చింతలపూడి ఎమ్మెల్యే సోంగ. తడికలపూడిలో అక్రమ మట్టి తోలకాలు పట్టించుకునే అధికారులు లేదు తడికలపూడి పోలీస్ స్టేషన్ ఎదురుకుండానే రాకపోకలు అయినా కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో గ్రామంలో ప్రతి ఒక్కరికి చులకన భావ నెలకొంది. కుటమి ప్రభుత్వం పరిస్థితి ఈలా ఉందని ప్రతి ఒక్కరు నోటిపైనే వీలేసుకుంటున్నారు. ఏలూరు జంగారెడ్డిగూడెం బైపాస్ రోడ్డు పక్కనే ఇలా జరగడంతో దారిని పోయే ప్రయాణికులు సైతం హేళన పరిస్థితి నెలకొంది. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మేము ఎవరికీ పర్మిషన్ లేదంటారు. తాసిల్దార్ ఎక్కడ జరిగిందో చెప్పండి అంటారు. పగలు రాత్రులు తోలకాల జరుగుతున్న ఏమి అనలేని పరిస్థితి నెలకొంది. వీటన్నిటికీ కారణం ముడుపులు ముట్ట చెప్పావు, ఎత్తండి రా సాంబ అనే విధంగా ఉంది. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు, అధికార గణం ఏమన్నా చర్యలు తీసుకుంటుంది ఏమని ప్రజలు వేసి చూస్తున్నారు.








## కార్మికులను బానిసలుగా చూస్తే సహించేది లేదు...-జిఓ నెంబర్ 36ను అమలు చేయాలి

### -సిఐటియూ జిల్లా కార్యదర్శి జెడ్ పి శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




వైసిపి అధికారంలో ఉన్న సమయంలో పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులు సమస్యల కోసం పోరుబాట పట్టిన సమయంలో ఇప్పుడు అధికారంలో ఉన్న టిడిపి నేతలకు కనిపించవా అని సిబిటియూ జిల్లా కార్యదర్శి జెడ్ పి శ్రీనివాసులు ప్రశ్నించారు. ఇదే పురపాలక సంఘ కార్యాలయం ముందు కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరంలోకి ఎమ్మెల్యే బాలకృష్ణ, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ లు మద్దతు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన అనంతరం టిడిపి ప్రజాప్రతినిధులతో పాటు నాయకులు సైతం పత్తా లేకుండా పోయారని జెడ్ పి శ్రీనివాసులు విమర్శించారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు న్యాయమైన కోర్కెలను తీర్చాలని డిమాండ్ చేస్తూ గత 22 రోజుల నుంచి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియూ) ఆధ్వర్యంలో దీక్షలు చేస్తున్నట్టు తెలిపారు. పాలకులు, అధికారుల్లో కనీస స్పందన లేక పోవడంతో బుధవారం పారిశుద్ధ్య కార్మికులు విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెలోకి వెళ్లారు. ఈ సందర్భంగా కార్మికులు ఇందిరా పార్కు నుంచి గురునాథ్ సర్కిల్ మీదుగా సద్భావన సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, గాంధీ సర్కిల్ మీదుగా మెయిన్ బజార్, విడి రోడ్డు, రైల్వే రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సిఐటియూ జిల్లా కార్యదర్శి జెడ్ పి శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ రాములు మద్దతు పలికి, ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు జరిగిన సమ్మెకు మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్యదర్శి జగదీష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులు తలపెట్టిన సమ్మెకు ప్రభుత్వం స్పందించని కారణంగా వారికి తోడుగా పారిశుద్ధ్య కార్మికులు సైతం సమ్మెలోకి దిగారన్నారు. దీని వల్ల ఇప్పటికే వీధి దీపాలు, నీటి సరఫరా అంతరాయం కలిగి ప్రజలు అనేక ఇబ్బందులు, ఎదుర్కొంటున్నారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు గూడా విధులు బహిష్కరించారు. దీంతో మురుగు కాలువల్లో మురుగు పేరుకు పోవడంతో పాటు పట్టణంలో చెత్త ఎక్కడిక్కడ పేరుకుపోయి మరింత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిసిన ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. జీఓ36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు రూ.21,000, రూ.24,600 ఇస్తామని, రిటైర్మెంట్ లెనిఫిట్ సౌకర్యం కల్పిస్తామని, చనిపోయిన వారి కుటుంబాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని, ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. అయితే అధికారంలో వచ్చిన తర్వాత టిడిపి ప్రభుత్వం కార్మికుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గత్యంతరం లేకనే సమ్మెకు దిగాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ సమస్యలన్నిటికీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉందని తెలిపారు. సమ్మెను మరింత ఉద్ధృతం చేయడానికి చలో విజయవాడ చేపడుతున్నామని తెలిపారు. గురువారం మున్సిపల్ డిఎంఏ ఆఫీసు ముట్టడి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాన్ని విస్మరించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిన్ ఫెడరేషన్ అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి ఆనంద్, నాయకులు రామచంద్ర, బాబయ్య, మూర్తి, శంకర, చంద్రశేఖర్, కుమార్, బాలాజీ, చంద్ర, మూర్తి, కవితమ్మ, గంగరత్నమ్మ, ఓబులమ్మతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటికి మాజీ సైనికుల కృతజ్ఞతలు

### మాజీ సైనికులకు ఇళ్ల స్థలాల కేటాయింపునకు ఈ నెల 20న నగరంలోని వీకే భవన్లో అర్జీలు స్వీకరణ



ప్రజాభూమి, అనంతపురము

మాజీ సైనికులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి మాజీ సైనికుల సమస్యలు సావధానంగా విని పరిష్కరించుటకు భరోసా ఇచ్చినందుకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు మాజీ సైనికులు కృతజ్ఞతలు తెలిపారు. నగరంలోని హెచ్ ఎల్ సి కాలనీలో ఉన్న అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించబడిన కార్యవర్గ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకుంటూ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎద్దుల సుబ్రహ్మణ్యం అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘానికి లక్ష రూపాయలు విరాళం ఇవ్వడమే గాక, మాజీ సైనికులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు మేమున్నామనే నమ్మకాన్ని కలిగించినందుకు ఆయనకు ధన్యవాదాలు అని అన్నారు. శాసనసభ్యులు దగ్గుబాటి ప్రసాద్ సూచనల మేరకు మాజీ సైనికులకు ఒక్కొక్కరికి 3 సెంట్లు చొప్పున ఇంటి స్థలాల కేటాయింపు కోసం ఈ నెల 20వ తేదీ, ఆదివారం ఉదయం 10 గంటలకు వీకే భవన్ లో అర్హులైన వారి నుంచి అర్జీలు స్వీకరించనున్నామని మాజీ సైనికుల నాయకులు తెలిపారు. కనుక అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికులు అందరూ ఇందులో పాల్గొని తమ పేరును నమోదు చేసుకోవాలని కోరుచున్నామన్నారు. ఈ సమావేశం అనంతపురం జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కెప్టెన్ దూదేకుల షేకన్న ఆధ్వర్యంలో జరిగింది .ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి పట్నం ఉమామహేశ్వరరావు, ట్రెజరర్ తిమ్మారెడ్డి, సభ్యులు అన్వర్ భాష, ఆర్ఎస్. నాగరాజు, ఈ.రంగారెడ్డి, గొల్ల ఈశ్వరయ్య, బి.ఏ.హుస్సేన్, బషీర్ అహ్మద్, మహమ్మద్ గౌస్, బి.రవికుమార్, హెచ్ హుస్సేన్ బాషా, కె.నబి రసూల్, వై.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి సెంటర్లో గుడ్లు పాడవ్వలేదు.

### ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ పార్వతి.

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలం జడ్ రాగం పేట 1 (నీలాద్రి రావు పేట) గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో ప్రభుత్వం ఇస్తున్న గుడ్లు పాడయ్యాయని ఆరోపణలు రావడంతో బుధవారం సూపర్వైజర్ నాగ పార్వతి తనిఖీ చేశారు . ఈ తనిఖీల్లో ఒక అట్ట అనగా 30 గుడ్లు బరువు 1400 ఉండవలసిన గుడ్లు 1600 వరకు ఉన్నాయని ఆమె తెలిపారు. ఒక కట్ట లో గుడ్డు పగిలి సొన బయటికి రావడంతో అది పాడైందని ఆరోపణలు వచ్చాయి. అయితే కట్టను బుధవారం మార్చడం జరిగిందన్నారు. దీనిపై ఎటువంటి అపోహలు లేవని ఆమె తెలిపారు.

## 13 వేల ఎకరాలకు సాగునీరు విడుదల

ప్రజా భూమి.గండేపల్లి.



గండేపల్లి మండలం యర్రంపాలెం పుష్కర లిఫ్టు నుండి సుమారు 15 గ్రామాలకు 13 వేల ఎకరాలకు సార్వ పంట సాగు చేసుకునేందుకు పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు చేతుల మీదుగా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ భాస్కరరావు మాట్లాడుతూ మెట్ట ప్రాంత భగీరధుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత, రైతు బాంధవుడు జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో మెట్ట ప్రాంతానికి పుష్కర ఎత్తిపోతల పథకం తీసుకొచ్చి రైతులకు నీరందించిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుంచే రాజా, నాయకంపల్లి సొసైటీ చైర్మన్ పాలకుర్తి ఆదినారాయణ, నీటి డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు పాలకుర్తి లక్ష్మీపతిరావు, డి ఈ మోహన్ రావు, జేఈలు హేమ సుందర్, సుధ,నీటి సంఘ సభ్యులు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తి మృతి.

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముందు వెళ్తున్న మోటార్ సైకిల్ ను జగ్గంపేట వైపు నుండి రాజమండ్రి వైపు వెళ్తున్న మోటార్ సైకిల్ ఢీకొనడంతో ముందు మోటార్ సైకిల్ పై వెనక కూర్చున్న వృద్ధుడు రోడ్డుపై పడిపోవడంతో తలకి తీవ్రగాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి మృతుడు బొర్రంపాలెం గ్రామానికి చెందిన శీలం రామకృష్ణ (53)వ్యక్తిగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివనాగ బాబు తెలిపారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..

### -వైకాపా అధినేతను కలిసిన నియోజకవర్గ సమన్వయకర్త

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి తెలిపారు. బుధవారం విజయవాడ తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో “బాబు షూరిటీ – మోసం గ్యారెంటీ” చంద్రబాబు మేనిఫెస్టో, రీకాలింగ్ కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకు వెళ్లాలని, బాబు ఎన్నికలలో ఇచ్చిన అబద్ధపు హామీలు, సూపర్ సిక్స్ పథకాలపై హిందూపురం నియోజకవర్గం లోని ప్రజలందరికీ తెలిసేలా విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని అధినేత సూచించినట్లు ఆమె తెలిపారు. దీనికి తోడు పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై ఉద్యమించాలని సూచనలు చేసినట్లు దీపిక వివరించారు.

## మౌలిక సదుపాయాలు కల్పించండి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని 11వ వార్డు పరిధిలో ఉన్న రాజరాజేశ్వరి కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆ ప్రాంత ప్రజలు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కోరారు. ఈ విషయంపై బుధవారం వార్డు కౌన్సిలర్ అంజలితో కలిసి కమిషనర్ కు కాలనీవాసులు వినతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీ ఏర్పడినప్పటి నుండి రహదారులు, మురుగు కాలువలు, వీధి దీపాలతో పాటు మంచి నీటి సరఫరాకు సంబంధించి కొళాయిలు సైతం ఏర్పాటు చేయలేదన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు పాలకులు, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ స్పందన లేదన్నారు. సకాలంలో పురపాలక సంఘానికి చెల్లించాల్సిన పన్నులు అన్నింటిని తాము చెల్లిస్తున్నామని కమిషనర్ కు తెలిపారు. అయినప్పటికీ కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, సమస్యను గుర్తించి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ త్వరలో కాలనీని పరిశీలన చేసి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మణి భూషణ్, నారాయణ, భరత్, అశోక్, శిరీష, శారద తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి వీరభద్రరావు ఆధ్వర్యంలో సూపర్ పాలన ప్రచారం

### అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలపై కరపత్రాలు పంపిణీ.

ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాల, పేదల సంక్షేమం పలు పథకాల అమలు, పలు అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను గ్రామ ప్రజలకు అందజేసి సంక్షేమ పథకాల అమలు తీరుపై గ్రామస్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. చింతపల్లి వీరభద్రరావు మాట్లాడుతూ ఎన్నికలలో చేసిన సూపర్ సిక్స్ పథకాల వాగ్దానాలను అమలు చేసి ప్రజల మనసులలో వెలుగును నింపిన కూటమి ప్రభుత్వాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చోడిశెట్టి పాండు రంగారావు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మంగళగిరి జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ప్రజా భూమి, జీలుగుమిల్లి

మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు హాజరై తమ సమస్యలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.

కార్యక్రమంలో జనసేన పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ నాయకులు కుమార్ నాయుడు పాల్గొన్నారు.

# నిమ్మలగూడెంలో సుపరిపాలన తొలి అడుగు.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



మండలంలోని నిమ్మలగూడెం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "సుపరిపాలన తొలిఅడుగు" కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు నాయకులు, కార్యకర్తలతో కలిసి చేపట్టారు. డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిమ్మలగూడెంలో నేరుగా ప్రజల వద్దకు వెళ్ళి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్ము నాగు, బిర్ర నాగభూషణం, మొడియం సింగరాజు, చిట్టిబాబు, కనకరావు, పాయం అరుణ్ కుమార్, చోడెం అర్జున్, చోడెం ప్రసాద్, దెయ్యాల కృష్ణమోహన్,బిర్రం వినష్, తదితరులు పాల్గొన్నారు

# ఆర్ అండ్ ఆర్ మిగిలి భూములలో సిపిఎం జెండాలు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలం దర్భ గూడెం, రెవెన్యూలో ఆర్ అండ్ ఆర్ మిగులు భూములు కొంతమంది నాయకులు చేతుల్లో ఉంచుకొని అవి ఎవరికి కాకుండా పలసాయాన్ని అనుభవిస్తున్నారు ప్రభుత్వం ఇంతవరకు ఆ భూములు స్వాధీనం చేసుకొని కౌలుకు ఇచ్చి పంచుకుంటున్నారు. ఇంతవరకు ఆ భూములు కవులు ఎవరి చేతుల్లోకి వెళ్తుంది తక్షణమే ఆ లెక్కలు బయట పెట్టాలి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఓ ప్రకటనలో తెలిపారు. దర్భ గూడెం రెవిన్యూ లోని పలు సర్వే నెంబర్లు మిగులు భూమి ఎవరికి పంచకుండా రెవెన్యూ అధికారులు హ్యాండ్ వర్క్ చేసుకోకుండా ఏ పార్టీ అధికారంలో వస్తే ఆ పార్టీ నాయకులు అనుభవిస్తున్నారు. అసలు భూములు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మిగులు భూములు బయటకు తీసి పేద ప్రజలకు పంచాలని ఈరోజు దర్భ గూడెం లోని ఆర్ అండ్ ఆర్ మిగులు మీద జండాలు వేయడం జరిగింది ఇకనైనా ఆరండార్ నిర్వాసితులకు కేటాయించని భూమి అంకంపాలెం లో దర్భ గూడెంలో ఇతర పంచాయతీలో కూడా ఈ భూములు ఉన్నాయని ఆటలని కూడా బయటకు తీసి పేద ప్రజలకు ఉంచుతామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుర్గారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సిరిబత్తుల సీతారామయ్య,కారం నాగ దుర్గ, సరిపల్లె అప్పారావు, నారా మల్లేష్, కుంజే మహాలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సి సి రోడ్డు నిర్మించాలి. పీసా కమిటీ చైర్మన్ బన్నె వినోద్

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



మండలంలోని బుద్దులవారిగూడెం గ్రామానికి సిసి రోడ్లు నిర్మించాలని పిసా కమిటీ చైర్మన్ బన్నె వినోద్ కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ కి సింగన్నపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా పీసా కమిటీ చైర్మన్ బన్నె వినోద్ మాట్లాడుతూ బుద్దులవారిగూడెం గ్రామంలో వర్షాకాలం వర్షాలకు ఊరిలో ఉన్న వీధి రోడ్లు అన్ని బురద బురదగా ఉండి నడవడానికి, వాహనాల మీద వెళ్లడానికి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించి, గ్రామంలో తక్షణమే సిసి రోడ్లు నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. సమస్యపై స్పందించిన ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు సిసి రోడ్లు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వినోద్ తెలిపారు

# ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిది




మానవ అక్రమ రవాణా చట్టరీత్యా అతిపెద్ద నేరమని ఏలూరు రైల్వే ఎస్సై సైమన్ అన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నేపథ్యంలో జి ఆర్ పి, ఆర్పిఎఫ్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ, చైల్డ్ లైన్, బచ్పన్ బచావత్, చైల్డ్ రైట్స్, చైల్డ్ వెల్ఫేర్, ల ఆధ్వర్యంలో సంయుక్తంగా రైల్వే ప్రయాణికులకు బుధవారంపెద్ద రైల్వే స్టేషన్ లో మానవ అక్రమ రవాణా గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమాలుఈనెల30వరకు కొనసాగుతాయని వారు తెలిపారు.

# ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్వేగ ప్రసంగం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



గత ప్రభుత్వం ప్రతి ఇంటికి 35000 కట్టించుకున్నారు. మన ప్రభుత్వం ప్రతి ఒకరికి 50 వేల రూపాయలు ఇవ్వాలని నిర్ణయించుకుంది. ఆ సొమ్ముని తిరిగి ఇచ్చేసి, వారి ఇంటి పట్టా ఎక్కడ ఉందో చూసి వారికి ఇల్లు కట్టి అప్పజెప్పే బాధ్యత తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పడేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఒకవేళ ఈ సంవత్సరం రాకపోయినా వచ్చే సంవత్సరం నాటికి అందరికీ పడేలా చర్యలు తీసుకుంటాము అని అన్నారు.ప్రజలకు సంవత్సరకాలంలో ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే చేయని విధంగా 90% పనులు చేసి చూపించానన్నారు.గంజాయి బ్యాచ్, అరాచక బ్యాచ్ మాత్రమే వైసిపి లో చేరుతారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ప్రతి డివిజన్లో కెమెరాలు ఏర్పాటు చేసి గంజాయి అరికట్టే విధంగా చర్యలు తీసుకున్నాం. రాబోయే సంవత్సర కాలంలో అన్ని డివిజన్లో రోడ్లు వేస్తానని హామీ ఇచ్చారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ఐదు సంవత్సరాల ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా బాధ్యతలు తీసుకుంటాను అని అన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

## బిల్లు పత్రాలు లేని లక్షలాది రూపాయల మం దులు స్వాధీనం

ప్రజాభూమి, కామవరపుకోట



లక్షలాది రూపాయలు పురుగుమందులను ఇన్వైస్ లేని వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నామని విజిలెన్స్ సిఐ మధు చెప్పారు. కామవరపుకోట మండలం కామవరపుకోట గ్రామంలో గల ఎరువులు పురుగుమందుల దుకాణాలలో వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు బొడ్డపాటి వెంకటేశ్వర రావు మరియు మరియు విజిలెన్స్ సి ఐ జి మధు బాబు ప్రత్యేక తనిఖీలు బృందం తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా స్థానిక కామవరపుకోట గ్రామంలో గల శ్రీ బచ్చు కృష్ణమూర్తి ఎరువుల షాపును ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా షాపు నందు గల దస్త్రాలు అయిన ఎరువుల ఫారం" ఓ " లు, మరియు పురుగుమందుల ప్రిన్సిపుల్ సర్టిఫికెట్లు, స్టాకు రిజిస్టర్లు, కొనుగోలు ఇన్వాయిసులు మొదలగునవి పరిశీలించడం జరిగింది. అనంతరం స్టాకు రిజిస్టర్ లో గల ఎరువుల నిల్వలు మరియు గోదాములో గల ఎరువుల నిల్వలు తనిఖీ చేయడం జరిగింది జరిగింది. ఈ తనిఖీల్లో ఎరువుల లైసెన్స్ నందు ఫారం " ఓ " చేర్చబడని ఎరువులు మరియు గోదాములో సక్రమముగా నిల్వ చేయని ఎరువులు మొత్తం స్టాకు 94. 850 మెట్రిక్ టన్నులు వెరసి మొత్తం విలువ రూ. 17, 14, 784/- ఎరువులను మరియు ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు లేని పురుగుమందులు 65.500 లీటర్లు మొత్తం విలువ రూ. 51, 959/- పురుగుమందులను నిలుపుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు మరియు పురుగుమందుల వ్యాపారం చేయు డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువులు నియంత్రణ చట్టం 1985 మరియు పురుగు మందుల చట్టం 1968 ప్రకారం అన్ని షరతులకు లోబడి వ్యాపారం చేయాలని, వీటిని అతిక్రమించినట్లయితే చట్టపరంగా శిక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు కూడా తప్పనిసరిగా ఎరువులు పురుగుమందులు కొనుగోలు చేయు సమయంలో బిల్లు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఈ తనిఖీల్లో భాగంగా చింతలపూడి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు యంద్రపాటి సుబ్బారావు మండల వ్యవసాయ అధికారి కామవరపుకోట డి ముత్యాల రావు , గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలకు నూతన భవనాలు నిర్మించాలి: ప్రగతిశీల విద్యార్థి సంఘం డిమాండ్.

ప్రజాభూమి,బుట్టాయిగూడెం.




బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన భవనాలను నిర్మించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం బుట్టాయిగూడెం లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇ. భూషణం మాట్లాడుతూ బుట్టాయిగూడెంలో శివాలయం దగ్గర ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కోటి రూపాయలతో నూతన భవనాలు ప్రారంభించి 7 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ నేటికీ భవన నిర్మాణ పనులు పూర్తికాకుండా అసంపూర్తిగా మిగులుపోయి ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ డిగ్రీ కళాశాల నిర్మాణం పూర్తి కావడంలేదని నిర్మాణ పనులు ఆగిపోయి ఉన్నాయని విమర్శించారు. ఈ కళాశాలకు కేవలం ఆరు గదులతో మాత్రమే నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇది ఏమాత్రం విద్యార్థుల తరగతి గదులకు సరిపోదన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కళాశాలకు అధిక నిధులు కేటాయించి ఎక్కువ తరగతి గదులు, ల్యాబ్, లైబ్రరీ మరియు ఇతర మౌలిక సదుపాయాలతో కూడిన కళాశాల భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు కాకి నాని మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలయి మూడు నెలలు పూర్తయిన నేటికీ రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించక పోవడం విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తెలుస్తుందన్నారు. పేద విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ల పట్ల స్పష్టత లేక అగమ్య గోచరానికి గురై ప్రైవేట్ కళాశాలు మరియు ఇంజనీరింగ్ కళాశాలలకు జాయిన్ అయ్యి ఫీజుల దోపిడీకి గురవుతున్నార న్నారు. అంతేకాకుండా డిగ్రీలో సింగిల్ మేజర్ కోర్సు ఉండడంవల్ల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. కావున డిగ్రీలో సింగిల్ మేజర్ విధానం కోర్సును రద్దుచేసి డ్యూయల్ మేజర్ కోర్సు విధానంతో అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బన్నే వినోద్, తెల్లం మంగ శ్రీ, కోడేమ్ స్వప్న, వనుము లక్ష్మి, వంక చంద్రశేఖర్, రామ రామ్ చరణ్ తేజ, మడి శివకృష్ణ, తమ కళ్యాణ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# తివాచీ పరిశ్రమ ను ఆదుకోండి కార్పెట్ సంస్థ ప్రతినిధులు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరు నగరానికి ప్రసిద్ధి చెందిన తివాచి పరిశ్రమకు తగిన ప్రోత్సాహం అందించి తివాచి పరిశ్రమ అభివృద్ధికి ఆదుకోవాలని ఏలూరు కార్పెట్ సంస్థకు చెందిన ప్రతినిధులు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ని కోరారు. ఏలూరు కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో బుధవారం పీ4 కార్యక్రమం అనంతరం విజయవాడ బయలుదేరుతున్న మంత్రి మనోహర్ ని ఏలూరు కార్పెట్ సంస్థకు చెందిన మహమ్మద్ ఇంతియాజ్ అహమ్మద్ తన సంస్థ ద్వారా నేసిన తివాచీలను మంత్రి మనోహర్ కి చూపించారు.తివాచి పరిశ్రమకు ఏలూరు నగరం పెట్టింది పేరని, ప్రస్తుతం తివాచి పరిశ్రమ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటుందని, ఏలూరులోని తివాచి పరిశ్రమకు పూర్వవైభవం వచ్చేలా తోడ్పాటు అందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మంత్రి మనోహర్ సానుకూలంగా స్పందిస్తూ పరిశీలిస్తానని ఇంతియాజ్ అహమ్మద్ కు తెలియజేసారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సుబ్రమణ్యేశ్వర రావు,పాల్గొన్నారు.

# ఏలూరు ఆశ్రమ వైద్య కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను గురించి అవగాహన సదస్సు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.





స్థానిక ఆశ్రమ ఆసుపత్రి నందు మాదకద్రవ్యాలు వినియోగం వలన కలిగే అనర్థాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా ఆశ్రమ హాస్పిటల్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ చేబ్రోలు, ఆశ్రమ హాస్పిటల్ సీఈవో హనుమంతరావు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీలత, అసిస్టెంట్ ఎక్సైజ్ కమిషనర్ ప్రభు కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన జరిగే అనర్థాలను గురించి మాదక ద్రవ్యాలు ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా వినియోగించేది చదువుకున్నవారు కావడం చాలా బాధాకరమైనటువంటి విషయమని ఈ దుర అలవాట్లు వారి యొక్క జీవితాలను ఆదపాతాలకు నెట్టి వేస్తాయని విద్యార్థిని విద్యార్థులకు తెలియ చేసినారు.ఏలూరు అదనపు ఎస్పి అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని ఆశ్రమ హాస్పిటల్ లో నిర్వహించడం మరియు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగించడం అనేది చాలా ఉపయోగకరమైనటు కార్యక్రమము అని, అలాగే గంజాయి నిర్మూలన కొరకు మహిళలపై జరిగే అఘాయిత్యాలపై చట్టము పట్ల సవివరము గా విద్యార్థులకు వివరించినారు.ఈగల్ ఎస్పీ నగేష్ బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగము లో ఉన్నత విద్యను అభ్యసించే వారి ఎక్కువగా మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని,ఎక్కువగా స్ట్రెస్ కు ఫీలైనటు వంటి వారు ఆ యొక్క స్ట్రెస్ నుంచి తప్పించుకోవడం కొరకు మత్తు పదార్థాలు వినియోగానికి అలవాటు పడుతున్నారని దాని వలన వారి యొక్క బంగారు భవిష్యత్తు అంధకారం అవుతుందని, విద్యార్థిని విద్యార్థులు మీ చుట్టు పక్కల ఎవరైనా గంజాయి అమ్మకాలు జరిపిన లేదా వినియోగించిన అటు వంటి వారి యొక్క సమాచారాన్ని 1972 కు సమాచారం అందించాలని తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ మాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్యాల వాడకం వలన సమాజానికి చేటు కలుగుతుందనిఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తెలియ చేశారు.ఏలూరు రేంజ్ ఐజి జి. వి.జి. అశోక్ కుమార్ మాట్లాడుతూ ఏలూరులో ఆశ్రమ హాస్పిటల్ లో విద్యా బోధన చాలా డిస్నేన్ గా ఉంటదని ఇప్పటి వరకు ఎటువంటి రిమార్కులు ఈ కాలేజీ పై లేవని, ఈ కాలేజీలో చదవడం అంటే భవిష్య త్తులో విద్యార్థిని విద్యార్థులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఇటువంటి కాలేజీల్లో మీకు స్వేచ్ఛ ఎక్కువ ఉంటుందని, క్రమశిక్షణ ఎక్కువవటం వలన ఏటువంటి అలవాట్లకు లోను కారని మొదటి సంవత్సరం, రెండో సంవత్సరంలో చదువు కొని విద్యార్థులు ఎక్కువ స్ట్రెస్ కు లోనైనా విషయాలను కాలేజీ యాజమా న్యాలు వారు గమనించి వారికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని,పోలీస్ డిపార్ట్మెంట్ వారు ప్రోయాక్టివ్ మెజర్స్ ను తీసుకుంటూ విద్యాలయాలలో నో డ్రగ్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డ్రగ్స్ వద్దు బ్రో అనేక నినాదంతో మాదకద్రవ్యాల రహిత ఆంధ్ర ప్రదేశ్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ డిపార్ట్మెంట్ ను ఏర్పాటు చేసినట్లు, ఆశ్రమ హాస్పిటల్ నందు డి ఎడక్షన్ సెంటర్ ను కూడా నిర్వహించడం శుభ పరిణామము అని ఏలూరు రేంజ్ ఐజి తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన స్టేట్ ఈగల్ టీం ఐజి రవి కృష్ణ ఐపీఎస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులతో మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం లేదా విక్రయా లను గాని చేసేటటువంటి వారిపై చట్టం 10 సంవత్సరాల నుంచి 20 సంవత్సర ములు వరకు శిక్షలను విధించడం జరుగుతుందని, మాదగద్రవ్యాల వినియోగం కానీ రవాణా గాని చుట్టుప్రక్కల జరిగే ప్రతి ఒక్కరూ బాధ్యతగా సమాచారాన్ని 1972 కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామనితెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ హాస్పిటల్ ఎండి రతీ దేవి ఈగల్ స్పెషల్ ఎస్పీ నగేష్ బాబు ఐపీఎస్, ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ధనరాజు, ఏలూరు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఏలూరు రూరల్ ఎస్సై దుర్గాప్రసాద్, ఎక్సైజ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది వైద్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థికి ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ సహాయం

ప్రజా భూమి , వేలేరుపాడు



మండలంలోని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థికి బుధవారం ఆర్థిక సహాయం అందించారు. రామవరం పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న మడివి అభి అనే విద్యార్థి బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడని తెలుసుకున్న టీచర్స్ అసోసియేషన్ అభి తండ్రి మడివి సింగయ్య కు 25000 నగదు అందించారు.అభిని అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ విజయవాడ క్యాన్సర్ హాస్పటల్ కి చికిత్స కొరకు తీసుకెళ్లారు. కూలి పనులు చేస్తే గాని పూట గడవని ఆ కుటుంబానికి దాతలు ముందుకొచ్చి సహాయం అందించాలని టీచర్స్ విజ్ఞప్తి చేశారు. వైద్య నిమిత్తం సహాయం అందించిన టీచర్స్ కు సింగయ్య కృతజ్ఞతలు తెలియజేశారు. బంధం. వీరబాబు, పూనెం సుందర్, కొర్ర లక్ష్మి కాంత, నాగుల సత్యవతి, మడెం అంజలి, తెల్లం వీరబాబు, శివజ్యోతి, మాచ్చ రాంబాబు, పిట్టా మధు, కట్టం రామూర్తి, తెల్లం పోసి, వెంకట్రావు, వాళ్ళ దేవిరెడ్డి, కౌలూరి పాపారావు తదితరఈటీచర్స్ సహాయం అందించిన వారిలో ఉన్నారు.

# తహసిల్దార్ కార్యాలయానికి జే కేసిటి ట్రస్ట్ ఇన్వర్టర్ వితరణ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




కూనవరం తహసిల్దార్ కార్యాలయానికి జే కే సిటీ ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ రూ 20'000 విలువైన ఇన్వర్టర్ ను తహసీల్దార్ కె. శ్రీనివాసరావు కు గురువారం అందజేశారు. కొన్ని రోజుల క్రితం తహసిల్దార్ శ్రీనివాస్ జమాల్ ఖాన్ ను ఫోన్ లో సంప్రదించి, కూనవరం మండలం లో వరదల కారణంగా తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడి విధులకు తీవ్ర ఆటంకం గా ఉంటుందని, ప్రజలకు సకాలంలో సేవలు అందించలేక పోతున్నామని వరదల సమాచారం కూడా ప్రజలకు చేర వేసేందుకు విద్యుత్ సౌకర్యం చాలా అవసరమని, అందుకు గాను ప్రజా సౌకర్యార్థం ఒక ఇన్వర్టర్ ను ట్రస్ట్ ద్వారా అందజేయాలని కోరడమైనది. జమలా?న్ సానుకూలంగా స్పందించి ఇన్వర్టర్ ను అందించారు. తహసిల్దార్ శ్రీనివాస్ జమలా?న్ కు ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఏం డి జహంగీర్, పి. సాల్మన్ రాజు. నటరాజ్, రసూల్,.ల ఆర్.వో జల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

# మీడియేషన్ (మధ్యవర్తత్వం) పై అవగాహన బైక్ ర్యాలీ చేపట్టిన రాజీమార్గమే రాజమార్గం

## ప్రత్తిపాడు కోర్టు న్యాయమూర్తి లంక గోపీనాథ్ న్యాయవాదులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో మధ్యవర్తత్వం మీడియేషన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా చివరి రోజు బుధవారం ప్రత్తిపాడు కోర్టు నుండి పలు వీధుల్లో హైవే మీదుగా న్యాయవాదులు బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజీమార్గ మే రాజమార్గము సత్వర న్యాయం కోసం మీడియేషన్ సంప్రదించండి అంటూ నినాదాలు చేశారు ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జ్ లంక గోపీనాథ్ మీడియాతో మాట్లాడారు గత వారం రోజుల నుండి మీడీయేషన్ మధ్యవర్తత్వం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు న్యాయవాదులు పోలీస్ సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించి కక్షి దారుల మధ్య మధ్యవర్తత్వం ద్వారా సానుకూలంగా సామరసంగా పరిక్షించుకోవాలని కోరారు. మధ్యవర్తత్వం ద్వారా సత్వర న్యాయం పొందే అవకాశం ఉంది కాబట్టి ప్రజల వినియోగించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జ్ లంక గోపీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు భారీ అసోసియేషన్ సభ్యులు మరియు కోర్టు సిబ్బంది పోలీస్ వారు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్సై అశోక్ కుమార్ కి కానిస్టేబుల్ బ్లెస్సన్ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

ప్రజా భూమి ప్రతినిధి కొత్తపేట





ఆలమూరు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ రహదారి ప్రమాదంలో మృతి చెందిన అశోక్, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబాలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం ఆర్థికసాయం అందజేశారు. ఎమ్మెల్యే బండారు చొరవతో, దాతల సహకారంతో రూ.16 లక్షల 50 వేల రూపాయలు వారి వారి కుటుంబాలకు అందజేశారు. రాజమహేంద్రవరంలో ఎస్సై అశోక్ కుటుంబానికి రూ.12 లక్షలు రూపాయలను , అలమూరులో కానిస్టేబుల్ బ్లెస్సన్ జీవన్ కుటుంబానికి రూ.4 లక్షల50 వేల రూపాయలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తన చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో జిల్లా డిఎస్పి సుంకర మురళీమోహన్, సీఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్సై జి.నరేష్, మండల అధ్యక్షులు ఈదాల సత్తిబాబు, రామాంజుల శేషగిరి రావు, వంటిపల్లి సతీష్, సలాది నాగేశ్వరరావు, సాలి సత్యనారాయణ, నల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దంపతులపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి దంపతులపై మాజీ ఎమ్మెల్యే తప్పుడు ఆరోపణలు మానుకోవాలని, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్ అన్నారు. బుధవారం రేఖపల్లి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు అధ్యక్షతనలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ మాట్లాడుతూ అవినీతి గురించి మాట్లాడుతున్న వైసిపి మాజీ ఎమ్మెల్యే నోరు అదుపులో ఉంచితే మంచిదనీ, మీ వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హత్యచేసి డోర్ డెలివరీ చేసింది మీ ఎమ్మెల్సీ కాదా, అలాగే మీ వైసిపి ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు అనగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఇలాగ చెప్పుకుంటూ పోతే మీ ప్రభుత్వంలో ఎంత మంది అధికారులు అవినీతి చేసినరో వారందరూ ఇప్పుడు జైలు ఉసలు లెక్కపెడుతున్నారు, మీకు కనబడటం లేదా. మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసిన మరుసటి రోజునే రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందనీ అన్నారు. తల్లికి వందనం పతకం ద్వారా ఇచ్చిన మాట ప్రకారం ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ తల్లికి వందనం నగదు జమ చేయడం జరిగిందనీ, మీ వైసిపి ప్రభుత్వం లో అమ్మ ఒడి పేరు చెప్పి ముగ్గురు పిల్లలకి అమ్మ ఒడి ఇస్తాము అని చెప్పి మాట మార్చి ఒక్కరికి ఇవ్వడం జరిగింది ఇది వాస్తవం కాదా. ఇలాగా మీ వైసిపి ప్రభుత్వం లో అనేక రకాల అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసింది మీ వైసిపి పార్టీ కదా, మీరు మళ్ళీ మా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి %ు% విజయ భాస్కర్ భార్య భర్తల పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే బాగోదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ సభ్యులు జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, బొర్రా నరసింహారావు, ముత్యాల సిద్దు, బురక సారయ్య, ముత్యాల చంద్రశేఖర్, ఆకోజు రంగాచారి, రేవు సింహాచలం, బోది బోయిన సురేష్ రావు, బొర్రా సూరి, తదితరులు పాల్గొన్నారు.

# సింగరంపాలెంలో పొలం పిలుస్తోంది

ప్రజా భూమి గండేపల్లి .



గండేపల్లి మండలం సింగర%శీ% పాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి ఏడిఏ డి మాలకొండయ్య మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అపరాల ఆవశ్యకత గురించి వివరించి సబ్సిడీపై ఇస్తున్న కందులు, మినుములు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్సి ఏవోడి సంజయ్ మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశం వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు సమక్షంలో రైతులకు 100% రాయితీతో వచ్చిన కందులు మరియు మినుము విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి శ్రీవల్లి,ఏఈఓ పి చంద్రమౌళి,విహెచ్ఎ జి రాజ్ కుమార్, ఆయిల్ పామ్ సిబ్బంది బి ప్రసాద్ మరియు రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందించే ప్రత్యేకమైన రాయితీలను రైతులకు అందిస్తున్నాం...

## రైతులకు ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోండి..

## ఏలేశ్వరం మండల ఉద్యానవన శాఖ అధికారిదివ్యశ్రీ..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



కేంద్ర రాష్ట్రాలు ప్రభుత్వాలు రైతులకు ప్రత్యేకమైన పథకాల ద్వారా ఆర్థిక సహాయ సహకారాలు చేకూర్చడం కోసం అనేక విధాలుగా రాయితీలు అందజేస్తున్నామని ఏలేశ్వరం మండల ఉద్యాన వనసాకాధికారి కె దివ్యశ్రీ బుధవారం వెల్లడించారు. దివ్యశ్రీ స్థానిక విలేకరులకు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు ఆర్థిక పరిపుష్ఠ కోసం ప్రత్యేకమైన పథకాలను రూపొందించింది అన్నారు. దీనిలో భాగంగా నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ఆయిల్ పాము రైతులను సాగు చేసే విధంగా ప్రోత్సహించేందుకు ఒక హెక్టారుకు 143 మొక్కలు అవసరం అవుతాయని ఈ మొక్కల ఒక్కొక్క దానికి 193 రూపాయలు పూర్తి సబ్సిడీతో ప్రభుత్వమే అందిస్తుంది అన్నారు. ఆయిల్ ఫామ్ ఫలదీకరణ చెందడానికి నాలుగు సంవత్సరాలు కాలవ్యాధి ఉంటుందని ఈ మధ్య కాలంలో మొక్కకి మొక్కకి మధ్య అంతర పంటలు వేసుకునే విధంగా సూచించడం జరుగుతుందన్నారు. ఆల్ఫామ్ తోటలో మొక్కల మధ్య మొక్కజొన్న మినుములు బొప్పాయి అరటి కూరగాయలు వంటి అంతర్ పంటలు పండించుకోవచ్చు అన్నారు. దీనికిగాను ప్రతి రైతుకు హెక్టారుకు 5250 రూపాయలు ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ఈ నాలుగు సంవత్సరాలకు ఏక మొత్తంలో 21 వేల రూపాయలు రాయితీ అందజేస్తామన్నారు. అలాగే అంతర్ పంటలతో పాటు ఎరువులకి, పురుగుల మందులకు గాను 21 వేల రూపాయలు అందజేస్తామన్నారు.

అలాగే కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్ ద్వారా కొబ్బరి వేసుకునే రైతులకు కేంద్ర ప్రభుత్వం నుండి రాయితీ లభిస్తుంది అన్నారు.

రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం ద్వారా పండ్ల తోటలకు మామిడికి 50 వేల రూపాయలు , జీడిమామిడి కి 30వేల రూపాయలు బొప్పాయి కి 3వేల రూపాయలు , జానకి 80వేల రూపాయలు , నెమ్మా టి సి కల్చర్ డ్రాగన్ ఫ్రూట్ పూల తోటలు బంతి గులాబీ చామంతి లిల్లీ మల్లి వంటి వాటికి 20 వేల రూపాయలు రాయితీ పొందొచ్చు అన్నారు. కొబ్బరి లేదా ఆయిల్ ఫామ్ తోటల్లో కోకో అంతర్పంటగా సాగు చేసుకుంటే హెక్టారుకు 30000 రాయితీ పొందవచ్చు అన్నారు. కూరగాయలు పండించే రైతులు హైబ్రిడ్ కూరగాయలు విత్తనం 3000 రూపాయలు పెంపకం నిమిత్తం 24 వేల రూపాయలు రాయితీగా పొందచ్చన్నారు. అలాగే తీగజాతి వాటికి పందిల్లు ఏర్పాటు చేసుకునేందుకు లక్ష రూపాయల వరకు రాయితీ పొందొచ్చు అన్నారు. చిన్నా సన్నగా రైతులకు ఎస్సీ ఎస్టీకి చెందిన వారికి ఐదు ఎకరాల్లోపు నూరు శాతం రాయితీ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని, ఐదు ఎకరాల నుండి 10 ఎకరాల రైతులకు 70 శాతం రాయితీ ఆ పైనున్న రైతులకు 50 శాతం రాయితీ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న అన్నారు. స్ప్రింకర్లు అన్ని వర్గాల వారికి 50 శాతం రాయితీ రాష్ట్ర ప్రభుత్వమే అందజేస్తుందని ఉద్యానవన శాఖ అధికారి దివ్యశ్రీ వెల్లడించారు. మరిన్ని వివరాలకు కార్యాలయం పనిచేసే వేళలో తమని నేరుగా సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు పలుకుతూ వారికి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘన సన్మానం.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.లక్ష్మీ తులసి సమక్షంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ తులసి మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలు వెన్న శ్రీనివాసరావు ఉపాధ్యాయులు ఇక్కడే పని చేసి 2021 వ సంవత్సరంలో న్యూఢిల్లీలో వినూతన బోధనల ఉపాధ్యాయ అవార్డు పొందాలని తెలిపారు. గత 2022 వ ఈ సంవత్సరంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందాలని , పాఠశాల ఇంచార్జ్ గా కూడా పనిచేసిన ఘనత వెన్న శ్రీనివాసుల దేనని ఆమె ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు మువ్వల లోవ ప్రసాద్,వనమా శ్రీరామ్,ముప్పిడి చినబాబు మాట్లాడుతూ వెన్న శ్రీనివాసరావు పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని వారు అన్నారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు వెన్న శ్రీనివాసరావు, బి రామకృష్ణ,పి రామకృష్ణ, పి సత్యకుమారి, డీఎ రాజశేఖర్,బి. స్వరూప, ఏ సూరన్న దొర,కె. విద్యాలక్ష్మి, జి నాగేశ్వరావు, ఎం విజయలక్ష్మి, ఎం గంగా భవాని, ఎంఆర్పి మనోహర్, జీవి పద్మ కుమారి, ఎస్కే రబ్బాని, సిహెచ్ వీరబాబులను ప్రధానోపాధ్యాయురాలు ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లో వోల్టేజ్ సమస్య తో పాటు కరెంటు కోతలపై గగ్గోలు పెడుతున్న సిరిపురం వాసులు

## ఏలేశ్వరం విద్యుత్ శాఖ ఏఈ గారు మా పై కరుణించరా....

## లో వోల్టేజ్ సమస్యతో పరిష్కరించండి మహాప్రభు...

## అప్రకటిత విద్యుత్ కోతను ఆపండి తండ్రి...

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో కరెంట్ కష్టాలతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. గత పది రోజుల నుండి సిరిపురం గ్రామంలో లో వోల్టేజ్ తో పాటు గా కరెంటు కోతతో ప్రజలు అల్లాడిపోతున్న మండల విద్యుత్ శాఖ అధికారులు మాకేంటి అని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సిరిపురం గ్రామంలో లో వోల్టేజ్ సమస్యతో ఇండ్లలో ఉన్న ఫ్యాన్లు తిరగక చంటి బిడ్డలతో దోమలతో నిద్ర పట్టగా ఎంతో ఇబ్బందులు గురవుతున్న విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. గ్రామంలో ఉన్న కుళాయిలో నుంచి నీళ్లు రాక త్రాగడానికి బుక్కెడు నీళ్లు కూడా రాకపోవడంతో పేద వర్గాలకు చెందిన ప్రజలు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం బకెట్ నీళ్ళు నిండడానికి కూడా లో వోల్టేజ్ తో మోటర్లు సహకరించట్లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు స్థానిక లైన్మెన్ ఫిర్యాదు చేస్తే ఇక్కడ కాదు సమస్య పైనే ఉందని వెల్లడించారు. దీనితో ఏలేశ్వరం మండలం విద్యుత్ శాఖ ఏఈ కి పలుమార్లు చరవాణి ద్వారా ఫిర్యాదు చేసిన ఆయన వద్ద నుండి సరైన సమాధానం రాలేదని వినియోగదారులు దగ్గోలు పెట్టారు. ఈ సమస్య గత పది రోజులు ఉండే కాక ఏనాటి నుండి ఉందని సిరిపురం గ్రామంలో వీధి కొక్క 100 కే వి ట్రాన్సఫర్ నైనా వేసి సమస్య పరిష్కరించాలని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ గ్రామంలో వున్నా గర్భిణీ లు, రోగులు, కరెంట్ సమస్య వల్ల అష్ట కష్టాలు పడుతున్నారని ఈ సమస్య పై కనీసం గ్రామంలో నాయకులు కూడా పట్టించు కోవడం లేదని వారు ఆరోపించారు. కరెంటు పోతే పట్టించు కోని అధికారులు కరెంట్ బిల్లు ఒక్కరోజు ఆలస్యం అయితే ఇళ్ళపై కి వచ్చి ఫీజులు లాగి తీసుకుపోతున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మా గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్య ని జిల్లా ఉన్నత అధికారులకు చేరే విధంగా సహకరించాలని పత్రికా ముఖంగా గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# "ఎన్నికల్లో మేనిఫెస్టివల్ లో హామీలన్నీ అమలు చేస్తాం"

## " సూపర్ పాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి నారాయణ "

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో 10వ వార్డు మిరపకాయలు వీధిలరో బుధవారం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని రాష్ట్ర పట్టణ అభివృద్ధి పురపాల శాఖ మంత్రి పి నారాయణ అన్నారు జిల్లాలో పిఠాపురంలోని 10 వార్డు మిరపలేదులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమం ప్రజలకు వివరించారు. పదో వార్డ్ కౌన్సిలర్ అల్వరపు నగేష్ టిడిపి నాయకులు నాయకులు కార్యకర్తలు కలిసి మిరపకాయల వీధిలోని మహిళలతో హారతులు గజమాలతో సాల్వల తో సత్కరించారు. మిరపకాయల వీధిలో సన్మాన కార్యక్రమాన్ని మహిళల ఆదరణ చూసి నాకు చాలా ఆనందంగా ఉంది. వర్మ మంత్రి నారాయణ అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో చేసిన కారణంగా రాష్ట్రం మొత్తం చిన్నభిన్నమయింది. మేర ప్రజలు కట్టే పన్నులన్నీ వడ్డీలు కట్టడానికే సరిపోతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్న అపారమైన అనుభవంతో రాష్ట్రాన్ని ముందుకు నడివిస్తున్నారు. పింఛన్దారులకు ఒకటో తారీకు ముందే పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ పండ్లు తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే తల్లి అకౌంట్లో డబ్బులు వేయడం జరిగిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వరముకి రాష్ట్ర మంత్రివర్యులు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఈ నారాయణ కి పదో వార్డ్ కౌన్సిలర్ అల్లవరపు నగేష్ కుటుంబ సభ్యులు మంత్రిగారికి వర్మ గారికి సాల్వాలతో సత్కరించి పూలతో స్వాగతం చెప్పి వీర తిలకం దిద్ది ఈ కార్యక్రమంలో భారీ స్థాయిలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐఎఫ్టియు మహాసభలను జయప్రదం చేయాలని ప్రచారం

ప్రజాభూమి, గొల్లప్రోలు




పిఠాపురంలో జరుగు అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్టుయు) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పిఠాపురం మండలం గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధి లో ఎర్రజెండాలతో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రమజీవులను, కార్మికులను, ఉద్యోగులను, ప్రజలను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రైవేటీకరణ, నిరుద్యోగం, కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిన నేపధ్యంలో కార్మిక హక్కులను కాపాడుకునే విధంగా కార్మికులను చైతన్యం చేసే క్రమంలో అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాసభలు పిఠాపురం పట్టణంలోని ఈనెల 22వ తారీఖున పాత బస్టాండ్ వద్ద సూర్య రాయా, విద్యానంద గ్రంథాలయం ప్రాంగణంలో ని "పీటికాపుర కళావేదిక" జరుగుతుంది అని అన్నారు. ఉదయం 10 గంటల నుండి స్థానిక బస్టాండ్ వద్దనుండి మున్సిపల్ కార్యాలయం, కోటగుమ్మ సెంటర్, ఉప్పాడ సెంటర్ మీద గా సూర్యరాయ గ్రంథాలయం వరకు అరుణోదయ కళాకారులచే కళారూపాలతో భారీ కార్మికుల ప్రదర్శన ఉంటాదన్నారు. ఈ సభలో గత ఉద్యమాలను సమీక్షించుకొని, భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తారని అన్నారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉభయ రాష్ట్రాల చైర్పర్సన్ విమలక్క మరియు ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, ఏఐఎఫ్ టు యు రాష్ట్ర అధ్యక్షులు కరీం బాషా హాజరవుతారని అన్నారు. ఈ మహాసభ విజయవంతానికి దాతలు ఆర్థికంగా సహాయ, సహకారాలు అందించాలని కోరారు. కార్మికులు, శ్రమజీవులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వల్లూరి రాజబాబు , బి రమేష్ ,పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి కుడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) కన్వీనర్ డొక్కులూరి సంగీత, నాయకులు రెడ్డి దుర్గాదేవి, చింతపల్లి రత్నం,ఏఐఎఫ్ టు యు నాయకులు మడికి సత్యం, డి నారాయణమూర్తి, బల్ల సోమరాజు, కేశవరపు వీరన్న, కానూరు నానిబాబు, వేగిశెట్టి గణేష్, గొర్ల శివ, తదితరు లు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 వ తేదీ నుండి..ఎన్ఆర్ఈజీఎస్ విభాగం పై డిడిఓలదే అజమాయిషీ..!

**ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:**

ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ నుండి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) విభాగం డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ల (డిడిఓ) అజమాయిషీ కిందకు తెస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇదే విషయాన్ని గుంతకల్లు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డి డి ఓ) విజయలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె బుధవారం 'ప్రజాభూమి' ప్రతినిధితో మాట్లాడారు. గత ఏడాది 2024 జనవరి నెలలో గుంతకల్లులో డివిజనల్ అభివృద్ధి అధికారి హోదాతో డివిజనల్ కార్యాలయం ఏర్పాటయింది. గుంతకల్లు డివిజన్ పరిధిలో గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, పామిడి, యాడికి, వజ్రకరూరు మండలాలు వస్తాయి. ఆయా మండలాల్లో గ్రామీణ అభివృద్ధి తోపాటు గ్రామీణ ప్రాంతాలతో ముడిపడి ఉన్న అన్ని అంశాలన్నింటిపై డివిజనల్ అభివృద్ధి అధికారి ఆయా మండల అభివృద్ధి అధికారుల ద్వారా పర్యవేక్షిస్తుంటారు. ఇప్పటివరకు డివిజనల్ అభివృద్ధి అధికారి(డి ఎల్ డి ఓ) గా కొనసాగుతున్నవారు ఈ ఏడాది జూన్ 24 వ తేదీ నుండి వీరి హోదాను డిడిఓ (డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్) ప్రభుత్వం మార్పు చేసింది. ఇప్పటినుండి డివిజన్ కేంద్రాల్లో ఉంటున్న డి ఎల్ డి ఓ లను ఇకపై డిడిఓలుగా పిలుస్తారు. కాగా గ్రామీణ అభివృద్ధి, తదితర అంశాలతో పాటు ఆగస్టు 15వ తేదీ నుండి డి డి ఓ ల పరిధిలోకి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం విభాగం చేరుతోంది. డివిజన్ పరిధిలో ఉన్న ఏపీడీలు, ఆయా మండలాల్లో ఈ పథకం కింద పనిచేస్తున్న ఏపీఓలు డి డి ఓ ల అజమాయిషీ కిందకు వస్తారు. డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లో జరిగిన ఎన్ ఆర్ జి ఈ ఎస్ పనుల వివరాలు, నివేదికలు ఈ డి డి ఓ ల ద్వారా డ్వామా పీడీలకు చేరునున్నాయి.

# తలారి పరుశురాంకు ప్రముఖుల నివాళులు



**ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:**

గుంతకల్లు పట్టణానికి చెందిన టిపిఆర్ ట్రస్ట్ నిర్వాహకులు తలారి పరుశురాం మంగళవారం నాడు ఆకస్మిక మరణం చెందడం పట్ల పలువురు ప్రముఖులు, రాజకీయ నేతలు, ప్రజా ప్రతినిధులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం నార్పల మండలం గుగూడు కుళ్లాయి స్వామి దర్శనానికి కుటుంబ సమేతంగా వెళ్లిన ఆయన అక్కడ గుండెపోటుతో కుప్ప కూలిపోయిన విషయం తెలిసిందే. చికిత్స నిమిత్తం ఆయనను హుటా హుటిన అనంతపురానికి తరలించడంతో అప్పటికే ఆయన మరణించారని అక్కడి వైద్యులు ధ్రువీకరించడంతో మంగళవారం సాయంత్రానికి తలారి పరుశురాం భౌతికకాయాన్ని గుంతకల్లులోని ఆయన నివాసానికి కుటుంబీకులు తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో పాటు జనసేన గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త వాసగిరి మణికంఠ, స్థానికంగా ఉన్న పలువురు టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పరశురాం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అలాగే ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి వెలిబుచ్చారు. కాగా బుధవారం ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ లు గుంతకల్లుకు వచ్చి తలారి పరుశురాం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు కూడా పరుశురాం కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు.

# కసాపురం ఆంజనేయస్వామి సన్నిధిలో.. రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి



**ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:**

మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానాన్ని బుధవారం అన్నమయ్య జిల్లా రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తన కుటుంబీకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, వేద పండితులు, సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆకేపాటి తన కుటుంబీకులతో కలిసి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, వేద పండితులు ఆకేపాటికి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# దొంగలున్నారు జాగ్రత్త..!




**ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:**

తాళాలు వేసిన ఇల్లు, విల్లాలు లక్ష్యంగా దొంగల ముఠా గుంతకల్లు ప్రాంతంలో కూడా సంచరించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుంతకల్లు ఒకటవ పట్టణ సీఐ మనోహర్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈనెల 16వ తేదీ మంగళవారం తెల్లవారుజామున శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి పట్టణ శివారు ప్రాంతంలో ఐదుగురు సభ్యులతో కూడిన ముఠా రాడ్లు పట్టుకొని ఇళ్ల తాళాలు చేత పట్టుకొని నిర్మానుష్య ప్రాంతాల్లో విసిరేసినట్టుగా ఉన్న ఇళ్లు, విల్లాస్ లక్ష్యంగా దొంగతనం చేయాలని ఉద్దేశంతో ఇళ్లను వెతుకుతూ ఈ గ్యాంగ్ %జజ% కెమెరాలలో తారసపడింది. కావున గుంతకల్లు పట్టణ ప్రజలు ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఒకటవ పట్టణ సీఐ కోరారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు



**ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:**

రాజధాని అమరావతి పరిధిలోని శాఖమూరు పార్క్ లో 6.80ఎకరాల భూమిని అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక ట్రస్ట్ కు కేటాయించి, సదరు అధికారిక పత్రాలను ట్రస్ట్ అధ్యక్షులు, రాష్ట్ర ఆర్య వైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ మునిసిపల్ శాఖ మంత్రి నారాయణకు అందచేయడం పట్ల గుంతకల్లు ఆర్యవైశ్యులు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకుగాను ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రులు నారా లోకేష్, నారాయణలకు ఆర్య వైశ్యుల తరపున టీడీపీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, గుంతకల్లు ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు గోపా జగదీష్, కార్యదర్శి కందూరి కృపాకర్, కోశాధికారి, వెంకటేష్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ-పాల్గొన్న న్యాయమూర్తులు




**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు బుధవారం మండల న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణ నుండి ప్రారంభమైన ర్యాలీలో ఏ డీజే తో పాటు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్య పాల్గొన్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పెనుకొండ రోడ్డు మీదుగా జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కోర్టు సిబ్బంది మధ్యవర్తిత్వం పై అవగాహన కల్పిస్తూ స్థానికులకు కరపత్రాలను పంపిణీ చేశారు.

కేసులు పరిష్కరించడంలో మధ్యవర్తిత్వం కీలక పాత్ర పోషిస్తుందని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా భరణం కేసులు, చెక్ బౌన్స్ కేసులను మధ్యవర్తుల ద్వారా పరిష్కరించుకునేందుకు న్యాయవాదులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. తద్వారా కక్షిదారులకు ఎంతో ఉపశమనం ఉంటుందని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా సమయం వృథా కాకుండా ఉండటమే కాకుండా ఆర్థికంగా కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. వ్యక్తిగత సంబంధాలు కూడా ఏమాత్రం చెడిపోకుండా ఉంటాయన్నారు. ఒకరిపై ఒకరు కేసులు వేసుకొని ఇబ్బందులు పడటం కన్నా మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం వల్ల సంతృప్తికరంగా ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా పూర్తిస్థాయిలో కేసును పరిష్కరించుకుంటే అలాంటి కేసులకు పునఃసమీక్షకు, అప్పీలుకు ఏమాత్రం అవకాశం ఉండదన్నారు. పెద్దపెద్ద నగరాల్లో మధ్యవర్తిత్వం కేసుల పరిష్కారంలో ఎంతో కీలకంగా ఉన్నట్టు పేర్కొన్నారు. ఇప్పటికే మధ్యవర్తిత్వంపై శిక్షణ పొందిన న్యాయవాదులు కేసులను పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో మధ్యవర్తిత్వం పై శిక్షణ పొందిన న్యాయవాదులు రాజశేఖర్, సిద్దు, సంతోషి కుమారి, కళావతి లతోపాటు న్యాయవాదులు శ్రీనివాస్ రెడ్డి, కేశవరెడ్డి, సత్యనారాయణ, వీరసేన, రవికుమార్, నవేరా, రవిచంద్ర, అజయ్, ఎస్సై కళావతి, పారా లీగల్ వాలంటీర్లు, ఆయా న్యాయస్థానాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు, చేనేతలకు ఇళ్ల స్థలం ఇళ్లు ఇవ్వాలి

## అధికారులకు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సూచన



**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**

ధర్మవరం నియోజకవర్గంలో అర్హులైన పేదలకు చేనేతలకు ఇంటి స్థలంతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇచ్చే బాధ్యత మనదేనని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలోని రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డి.ఇ శంకర్ లాల్, ఏ.ఈ చిరంజీవి, మున్సిపల్ ఆర్.ఐ శివకుమార్,టిపిఓ అలివేలమ్మ, విజయ భాస్కర్, టిడ్కోప్రతినిధి తిరుమని,రాజేష్, తహసీల్దార్ సురేష్, వీఆర్వో రవి మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యంగా మంత్రి సత్యకుమార్ చేపట్టిన పాదయాత్రలో గత 15 రోజులుగా తాను నిర్వహిస్తున్న సుపరిపాలన కార్యక్రమాల్లో వచ్చిన ఫిర్యాదులు, విజ్ఞప్తుల మీద చర్చించారు. ప్రధానంగా చాలా మంది ఇళ్ల పట్టాలు లేవని,ఇళ్ల మంజూరుకి సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా వచ్చాయని. వీటిన్నింటినీ పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన పొరుపాట్ల వలన ప్రజలు నేటికీ ఇబ్బందులు పదుతున్నారన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలు రద్దు చేయడం, కొత్తగా ఇచ్చిన వాటికి సంబంధించిన స్థలాలు చూపకపోవడం, పేదల ఇళ్ల స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం వంటివి ఎన్నో ఉన్నాయన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బేస్ లెవల్ వరకు పూర్తైన ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో మరోసారి పరిశీలించి అర్హత ఉన్న వారి జాబితాలను సిద్ధం చేయాలని శ్రీరామ్ సూచించారు.

# ఘనంగా జరిగిన మధ్య వర్తి త్వం దేశం కోసం కార్యక్రమం




**ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో జిల్లా జడ్జి ఆదేశాల మేరకు పట్టణంలోని కోర్టు వారు మధ్యవర్తిత్వం దేశం కోసం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం 90 రోజుల స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నిర్వహించడం జరిగిందని సీనియర్ డివిజన్ జడ్జి వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం పట్టణంలో ర్యాలీని కూడా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం చైర్మన్ మండల న్యాయ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ర్యాలీలో జూనియర్ డివిజన్ జడ్జి నందిని, న్యాయవాదులు సీనియర్ , జూనియర్ న్యాయవాదులు, కక్షిదారులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ ర్యాలీలో మధ్యవర్తిత్వం యొక్క ప్రయోజనాలను వివరించడం జరిగిందని తెలిపారు. మధ్య వర్తిత్వం ద్వారా ప్రజలు శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. ఎలాంటి ఒత్తిడి గాని పక్షపాతం గాని ఉండదు అని తెలుపుతూ న్యాయ బద్ధంగా, చట్టబద్ధంగా అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడంలో ప్రజలు ప్రజా సంఘాలు ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సు కొరకు ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. తదుపరి జడ్జి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో న్యాయవాదులతో కోర్టు సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజల క్షేమం కొరకు సమాజ శ్రేయస్సు కొరకు న్యాయవాదులు సామాజిక ఇంజనీర్లు సోషల్ ఇంజనీర్లుగా సేవలు చేయాలని తెలిపారు.

# రైతు క్షేమంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది - గుంతకల్లుఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి (పామిడి):**

రైతు క్షేమంగా ఉంటేనే.. రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం గుంతకల్లు నియోజకవర్గం, పామిడి మండలం, సొరకాయలపేట గ్రామంలో రైతులు వ్యవసాయని ఉపయోగించే అత్యాధునిక డ్రోన్ పరికరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన తనయుడు గుత్తి, పామిడి మండలాల టిడిపి ఇం చార్జి గుమ్మనూరు ఈశ్వర్ లు కలసి రైతుల పొలం వద్ద డ్రోన్ ను ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల కోసం కూటమి ప్రభుత్వం వినూత్న రీతిలో రూ. 10లక్షల విలువ చేసే వ్యవసాయ డ్రోన్ ను 80 శాతంసబ్సిడీతో అందిస్తోందన్నారు. రైతులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముందుగా 5మంది రైతులు ఒక గ్రూపుగా ఏర్పడి ఈ డ్రోన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కూటం ప్రభుత్వం అర్హులైన రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలను త్వరలో అందజేయనుందని తెలిపారు. మూడు విడతల్లో ఈ మొత్తాన్నిరైతుల ఖాతాల్లో జమ చేయనందన్నారు.

# "పీ4" లక్ష్యాలను చేరుకోవాలి: వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.



**ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి**

పీ4 కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను చేరుకోవాలని, ఇందులో మంచి ఫలితాలు రావాలంటే అధికారులు శ్రద్ధ పెట్టి మనసుతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జీరో పావర్టీ పీ4 (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) కార్యక్రమంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ ప్లానింగ్ శాఖ సమగ్ర టీం అధికారి సాయి సాత్విక్ పీ4 కార్యక్రమం, మార్గదర్శకుల రిజిస్ట్రేషన్, తదితర అంశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి, ఇందులో నెలకొన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం జీరో పావర్టీ పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక ప్రామాణికమైన డ్రైవ్ లాగా చేపడుతున్నారని, ఒక వేదిక ఏర్పాటుచేసి ఈ కార్యక్రమాన్ని చేయమని చెప్పారని, ఇందులో మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా 68,381 మంది బంగారు కుటుంబాలను గుర్తించామని, ఇందులో దాతలకు (మార్గదర్శకులకు) ఇప్పటివరకు 18,396 మందిని దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా 49,985 మంది బంగారు కుటుంబాలను దత్తత ఇవ్వాల్సి ఉందని, ఇందుకోసం మార్గదర్శకులను వేగంగా గుర్తించాలన్నారు. పీ4 కార్యక్రమం కింద మార్గదర్శకులు ఏం చేయాలి, ఈ కార్యక్రమం ఉద్దేశం ఏమిటి అనేదానిపై అవగాహన కల్పించాలన్నారు. ఏ బంగారు కుటుంబాన్ని ఏ మార్గదర్శకునికి దత్తత ఇవ్వాలి అనేది చాలా ముఖ్యమైనదన్నారు. మార్గదర్శకులకు వారి దగ్గర్లో ఉన్న బంగారు కుటుంబాలని దత్తత ఇవ్వాలని, దీని ద్వారా బంగారు కుటుంబాలకు మంచి జరుగుతుందన్నారు. బంగారు కుటుంబాల గురించి మార్గదర్శకులకు పూర్తిస్థాయిలో వివరాలు తెలియజేయాలని, బంగారు కుటుంబాల కష్టాలు, వారికి కావలసినది కనిపెట్టి దాని తొలిగించే కార్యక్రమం మార్గదర్శకుల ద్వారా చేయించాలన్నారు. పీ4 కార్యక్రమం పాలసీని చివరిమనిషి దాకా తీసుకెళ్లాలని, బంగారు కుటుంబాలకు, మార్గదర్శకులకు సమాచారం పక్కాగా ఉంటేనే ఈ కార్యక్రమం ఉద్దేశం నెరవేరుతుందని, ఇందుకనుగుణంగా క్షేత్రస్థాయి అధికారులు పనిచేయాలన్నారు. జిల్లాలో తాడిపత్రి రూరల్, ఎల్లనూరు, బొమ్మనహాళ్, కళ్యాణదుర్గం, విడపనకల్లు, తదితర కొన్ని మండలాలు మార్గదర్శకుల గుర్తింపులో చాలా వెనుకబడి ఉన్నాయని, వెంటనే ప్రత్యేక దృష్టి సారించి మార్గదర్శకులను గుర్తించి బంగారు కుటుంబాలను దత్తత ఇచ్చే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ఆశోక్ కుమార్, ఆర్డీఓ కేశవనాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పే నాయక్, రామ్మోహన్, మల్లికార్జునుడు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాల ప్రహరీ గోడను పగులగొట్టిన గుర్తు తిరిగి వ్యక్తులు.

# పట్టించుకోని అధికారులు.



**ప్రజా భూమి,లేపాక్షి:**

మండల కేంద్రమైన లేపాక్షి లోని ఉర్దూ పాఠశాల వెనుక భాగంలో ఉన్న ప్రహరీ గోడను పది రోజుల క్రితం పడగొట్టారు. ఈ ప్రాంగణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉర్దూ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు అంగన్వాడీ కేంద్రం, ఎంపీపీ మెయిన్ పాఠశాలలు ఉన్నాయి. వీటన్నిటికీ ప్రహరీ కూడా దాదాపు 20 ఏళ్ల క్రితమే నిర్మింపబడింది. పది రోజుల క్రితం ప్రహరీ గోడను గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టినా సంబంధిత హెచ్ఎం గానీ, ఎం ఈ ఓ గాని పోలీసులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు లేవు. ప్రహరీ లేకపోవడంతో పశువులు మేకలు, గొర్రెలు ప్రాంగణంలోకి వస్తున్నాయి. ఆ సాంఘిక కార్యకలాపాలు ఎదిగేందుకు కూడా అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులుప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ప్రహరీ గోడను పగలగొట్టిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొంటున్నారు.

## గుండం పూడుస్తుండగా అగ్ని నిప్పులు పడి గాయాలు అయిన వ్యక్తులకు గ్రామ ప్రజలు చేయూత

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కాశినాయన మండలం ఉప్పులూరు గ్రామంలో ఇటీవల పీర్ల పండుగ సందర్భంగా గుండం పూడుస్తుండగా అగ్ని నిప్పులు పడి దాదాపు 11 మందికి కాళ్లు, చేతులు కాలడం తో తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన వారు కడప రిమ్స్ లో చికిత్స పొంది వారి స్వగృహాలకు వచ్చారు. ఈ విషయంపై గ్రామస్తులు స్పందించి గాయపడిన వారికి చేయూతగా మేమున్నామంటూ ప్రజలంతా ఒక్కటై వారి కుటుంబాలకు రూ.2 లక్షల15 వేలు అందించి వారికి అండగా నిలిచారు. గాయపడిన ఒక్కో వ్యక్తికి రూ.20 వేలు అందించినట్లు గ్రామస్తులు తెలిపారు. గాయపడిన వారు కోలుకునే వరకు తమ గ్రామం నుండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గాయపడిన వారి కోసం విరాళాలు ఇవ్వడానికి ముందుకు వచ్చిన ప్రజలకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.. గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రజినీకాంత్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పోలిరెడ్డి, గురప్ప, ఎం.రమణరెడ్డి, సోమయ్య, సత్యనారాయణరెడ్డి, రాజారెడ్డి, ఆదినారాయణరెడ్డి, కొండారెడ్డి, రోషిరెడ్డి, వీరనారాయణ రెడ్డి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నాణ్యతకు తిలోదకాలు

ప్రజాభూమి పోరుమామిళ్ళ :



ఆర్.అండ్ బి అధికారులపర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల అక్రమ సంపాదన లో నాణ్యత లోపించిన సిమెంటు రోడ్డు నిర్మాణం ఎన్నాళ్ళు ఉంటుందని ఆల్ ఇండియా మానవ హక్కుల సంఘం కార్యదర్శి ఫణిరావు, రాఘవరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపజిల్లా పోరుమామిళ్ల పట్టణంలో జరుగుతున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పను లు ఒక ప్రక్క జరుగుతుంటే మరొక ప్రక్క నెర్రెలు చీలి పోతున్నదన్నారు. గాంధీబొమ్మ సెంటర్లలో జరుగుతు న్న రోడ్డు నిర్మాణ పనులలో ఆర్అండ్ బి అధికారులు ఆ దరిదాపుల్లో కనిపించకుండా ఎక్కడో హోటళ్లలోనో, లగ్జరి రూముల్లోనో సేద తీరుతుండ టంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా నాణ్యత ప్రమాణాలు విస్మరించి వారు అనుకున్న మేరకుసిమెంట్ వాడటంతో రోడ్డు వేస్తుంటే కనీసం క్యూరింగ్ చేసేందుకు నీళ్లు పోసేవారు లేరన్నారు. కనీసం నెలరోజుల పాటు నీళ్లు పోసి క్యూరింగ్ చేయాలి కానీ ఇక్కడ మూడు రోజులు కూడా నీళ్లుపోసిన దాఖలాలు లేవన్నారు. దీంతో రోడ్ల్ నెర్రెలు భారీ పగిలి పోతున్నా యన్నారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వదలి నాణ్య త ప్రమాణాలు కలిగిన రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. ఈ రోడ్డు మార్గాన రాజధానికి పుణ్యక్షేత్రాలకు రోజుకు ఎన్నోవాహనాలు ఈదారి మార్గంలో పోతుంటాయి అధికారులు ఈ రోడ్డును పగుళ్ల రోడ్డుగా క్వాలిటీ లేని రోడ్డుగా నిర్మిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత కలిగినరోడ్డు నిర్మించాలని కోరారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ. దాతల సహకారం అభినందనీయం.


ప్రజాభూమి పోరుమామిళ్ల :



ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు సైకిళ్లు అందజేసిన దాతలు దేవసాని మోహన్ రెడ్డి,: బొంతా రమణయ్యలు అభినందనీయులని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎన్.ప్రసాద రెడ్డిలు పేర్కొన్నారు.బుధవారం తెల్లపాడులోని జిల్లాపరిషత్ హైస్కూల్ నందు గ్రామ యువకులు మోహన్ రెడ్డి, రమణయ్యల దాతృత్వంతో జరిగిన సైకిళ్లు మరియు ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమంలో రమణారెడ్డి, ప్రసాదరెడ్డిలు మాట్లాడుతూ ఈ మధ్య ప్రభుత్వం చేపట్టిన పాఠశాలల పునర్విభజన ప్రక్రియలో భాగంగా హైస్కూల్ గా అప్ గ్రేడ్ చెందిన తెల్లపాడు పాఠశాలను అభివృద్ధి చేయాలనే ఒక సదుద్దేశ్యంతో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత దూరంలో ఉన్న కొండపేట గ్రామ విద్యార్థుల సౌకర్యార్థం 25 వేల విలువైన మూడు సైకిళ్లు, ఆట వస్తువులు అందజేయడం అభినందనీయమన్నారు. గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు, యువత బడిని గుడిగా భావించి అభివృద్ధికి సహకరించాలన్నారు.తరగతి గదుల కొరత ఉన్నందున ప్రత్యామ్నాయ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.ఈ సంధర్భంగా దాతలు మోహన్ రెడ్డి,రమణయ్యలు మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి,విద్యార్థులకు మరింత సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొంతా సుబ్బయ్య,మాజీ సర్పంచ్ ఈశ్వరరెడ్డి,గూడపురెడ్డి రామ్మోహన్ రెడ్డి,శిరిగిరి నడిపి వెంకటయ్య,సుంకె శ్రీనివాసులు, గుర్రాల రామిరెడ్డి,గ్రామానికి చెందిన యువకులు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి,శివ,హరి,మహేష్ తదితరులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్లబ్బులను తనిఖీ చేసిన సీఐ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ సమీపంలో ఉన్న, డిగ్రీ కళాశాల రోడ్డు సమీపంలో ఉన్న రెండు పర్మిషన్స్ క్లబ్బులను బుధవారం సీఐ చాంద్ భాష తన సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్లబ్బులలో పేకాట ఏమైనా ఆడుతున్నారా అని తనిఖీ చేయడం జరిగిందన్నా రు. అక్కడ క్లబ్బులలో ఎలాంటి జూదాలు ఆడలే దని ఆయన తెలిపారు. ఎక్కడైనా గాని పట్టణంలో జూదాలు కానీ, మట్కా గాని ఆడుతూ ఉంటే మా దృష్టికి తీసుకు రావాలన్నారు. అలా చెప్పిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## జిల్లా టిడిపి కార్యదర్శి జయరామి రెడ్డి ని పరామర్శించిన జనసేన నాయకులు దాసరి రవిశంకర్

ప్రజాభూమి, కడప



జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి గత 5 రోజులుగా ఆరోగ్యం బాగలేకపోవడంతో కడప లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ బుధవారం కడప కు వెళ్లి ఐసీయు లో ఉండి చికిత్స పొందుతున్న సింగారెడ్డి జయరామి రెడ్డి ని కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను జయరామి రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి జయరామి రెడ్డి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. రక్త కణాలు తగ్గిపోవడంతో నీరసించిపోయారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారని దాసరి రవిశంకర్ అన్నారు. తాటిమాకుల పల్లె నాగిరెడ్డి, ఇడుపులపాయ చంద్రాయుడు, గువ్వల మురళి, సింగారెడ్డి చిన్న ఓబుళరెడ్డి తదితరులు జయరామి రెడ్డి ని పరామర్శించారు.

## దగా పడ్డ తెలుగు ప్రజల పక్షాన పోరాడుతాం:నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ప్రజలను ఎలా మోసం చేయాలో ఎలా దగా చేయా లో చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని,లేనిది కూడా ఉన్నట్లు అబూత కల్పన చేయగల మాయా జాలుడు చంద్రబాబు నాయుడు అని,కూటమి ప్రభుత్వంలో ఆడబిడ్డలకేది రక్షణ అని,రాష్ట్రం అభివృద్ధిలో మరో పదేళ్లు వెనక్కి పోయిందని, ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణం గా అమలు చేసిన దాఖలాలు లేవు అని పులివెం దుల నియోజకవర్గ సమన్వయకర్త మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాయకులకు కార్యక ర్తలకు దిశా నిర్దేశం చేస్తూ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను చంద్రబా బు నాయుడు నయావచనం చేస్తున్నారని మండి పడ్డారు. ఓట్లు వేయించుకొని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేసారన్నారు. రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం ఇంతవరకు అందలేదన్నారు. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగ భృతి చెల్లించకుండా యువతను దగ చేశారన్నారు. 18 ఏళ్ల నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు 1500 వందలు ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు.ఈ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అచంచలమైన విశ్వాసంతో రాహుల్ గాంధీ కోసం షర్మిలమ్మ పాలన కోసం ఎదురుచూస్తున్నారు. ఎందుకంటే అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలంటే అది కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుంది అనే విషయాన్ని బలంగా నమ్మారు కాబట్టి. ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా ప్రతిసారి ప్రజలను దగా చేస్తున్న ముఖ్య మంత్రి బహుశా చంద్రబాబు ఒక్కరే అన్నారు. పంటలకు నీళ్లు ఎలా ఇయ్యాలనో, రైతులకు మంచి ప్రోత్సాహకాలు ఇవ్వాలనో, ప్రజలకు ఇంకా మంచి పనులు ఏమి చేయాలో ఆలోచన చేయాలి తప్ప ఎంతసేపు పక్కనోళ్ళను ఎలా ఇబ్బంది పెట్టాలి, ఇతర పార్టీ నాయకులను ఎలా ఇబ్బంది పెట్టాలి అని ఉన్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు పేర్లు మార్చుకొని ఈ పథకాలను అమలుపరచామని ఈ పథకాలు నా కొడుకు ఆలోచనతో తీసుకొచ్చాము అని ఏమాత్రం సంకోచం లేకుండా నిస్సిగ్గుగా చెప్పుకునే స్థాయికి చంద్రబాబు దిగజారిన తీరు చాలా ఆశ్చర్యానికి గురి చేస్తుంది అని ఆయన అన్నారు.నాణ్యమైన మద్యాన్ని సరసమైన ధరలకు అందిస్తాము అని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి దేశ చరిత్రలోనే చంద్ర బాబు ఒక్కరే అన్నారు. మంచి విద్యనందిస్తాం మంచి వైద్యాన్ని అందిస్తాం అని చెప్పే నాయకుల ను చూశాను కానీ ఈ రకంగా తాగి మీ ఆరోగ్యాలు పాడు చేసుకోండి అని చెప్పే ముఖ్యమంత్రి దొరకడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని ఆయన అన్నారు.

## మాదకద్రవ్యాలను వాడడం మానేయండి- సంతోషంగా జీవించండి

### మాదకద్రవ్యాల అలవాటుతో సంసారాలు చిన్నాభిన్నం కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



మాదకద్రవ్యాల అలవాటుతో సంసారాలు చిన్నాభి న్నమవుతున్నాయని, మాదకద్రవ్యాలు వాడకం మానేసి సంతోషంగా జీవించాలని సామాజిక స్పృహ తో మాదక ద్రవ్యాలను నిర్మూలించవలసిన బాధ్యత మనందరదని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక మినీ సచివాలయ ఆవరణలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహనా కార్యక్రమం బుధవారం కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి చేతులమీదుగా పోస్టర్ లు విడుదల చేసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల మత్తు బారిన పడి అనారోగ్య సమస్య లతో సంసారాలు చిన్నాభిన్నం చేసుకోవ డం ద్వారా జీవితాలు నాశనం చేసుకొంటున్నారని, ముఖ్యం గా యువత గంజాయి, పొగాకు లాంటి మత్తు పదార్థాలతో ఎదురయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వాటి జోలికి పోకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మన్ లు చిన్నప్ప ,రసూల్, బయపు రెడ్డి,బలరాం రెడ్డి,సాంబశివా రెడ్డి,పట్టణ ఉపాధ్య క్షుడు పార్నపల్లి కిషోర్ , చంద్రమౌళికో ఆప్షన్ మెం బర్ దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్లు విజయ్ కుమార్ నాయుడు, పురుషోత్తం, నూరుల్లా,సుంకర రవి కుమార్, చెన్నూరు కార్తీక్, సేవాసమితి సభ్యులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### ఆంక్షలు లేకుండా తల్లికి వందనం ఎక్కడ? ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ఎన్నికలకు ముందు కూటమి నాయకులు ఆంక్షలు లేకుండా ప్రతి ఒక్కరికి తల్లికి వందనం ఇస్తామని చెప్పి ఇప్పుడు కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని, ఇల్లు పెద్దదని, కారు ఉందనిఆంక్షలు ఎందుకు పెట్టారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటలు మాయమాటలేనా అని, కూటమి ప్రభుత్వంలో రైతులకు నీటి కష్టాలు మొదలయ్యాయి అని, ఎన్నికలకు ముందుకూటమి నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మి రాష్ట్ర ప్రజల మోసపోయార ని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని వైకాపా ప్రభుత్వం మీకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయని, ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయమని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూట మి ప్రభుత్వం ప్రజలకు, మహిళలకు మాయమాట లు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు నత్తనడకన నడుస్తున్నాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 14 నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంద న్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. 14 నెలల పాలనలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోయిందన్నారు. కూటమి నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మి వెన్నుపోటు ప్రభుత్వాన్ని గద్దెనెక్కించిన రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింప జేశారు.

## రైతులు ఆత్మహత్యలు చేసుకున్నాక నీళ్లు వదులుతారా : ట్రాన్స్ఫారాలు నేనే ఇస్తా బిగించండి

### అధికారులతో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



రైతులు ఆత్మహత్యలు చేసుకున్నాక చెరువులకు నీళ్లు వదులుతారా రెండు నెలల కిందట వదలవ లసిన నీళ్లు ఇంతవరకు ఎందుకు వదలలేదని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణం లోని మినీ సెక్రటేరియట్ లో ఉన్న ఇరిగేషన్ డి ఈ లు జ్యోతి, సాయిలతో ఆయన సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ రూంలో 6 టీఎంసీలు నీళ్లు ఉన్నా కూడా రైతులకు ఎందుకు నీళ్లు ఇవ్వలేదని వారిని ప్రశ్నించారు. ఇప్పటికే గ్రామాలలో సాగునీరుతో పాటు, త్రాగునీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎర్రబల్లె చెరువుకు నీళ్లు వదిలితే వందల ఎకరాలు నీటిపా రకం జరుగుతుందన్నారు. ఇప్పటికే రైతులు బోర్లు వేయడం మొదలుపెట్టారన్నారు. బోర్లకు లక్షల రూపాయలు ఖర్చవుతుందని ఆయన అన్నారు. తొందరగా ఎర్రబల్లి చెరువు, భూమయ్యగారి పల్లె చెరువు, నాయిని చెరువుకు వెంటనే నీళ్లు వదలా లని, అలాగే పైడిపాలెం ,సిబిఆర్ కింద ఉన్న ప్రతి చెరువుకు నీళ్లు వదలాలని అధికారులను డిమాం డ్ చేశారు. దీంతో వారు మోటర్లు పనిచేయడం లేదని ఆయనకు తెలిపారు. ఆయన ఎస్ ఈ కొండారెడ్డి తో చరవాణిలో మాట్లాడి తొందరగా ఎర్రబల్లి చెరువుకు,భూమయ్యగారి పల్లె చెరువు కు, నాయని చెరువుకు నీళ్లు వదలాలని తెలిపారు. దీంతో ఆయన ట్రాన్స్ఫారాలు పనిచేయడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. 750 కెపాసిటీ గల మూడు ట్రాన్స్ఫర్లను ఇస్తానని రైతులకు లిఫ్ట్ రియాక్షన్ ద్వారా ఎర్రబలి చెరువుకు నీళ్లు అందిం చాలన్నారు. మోటార్లకు అయ్యే ఖర్చులు కూడా నేనే ఇస్తానని ఆయన తెలిపారు. కూటమి నాయ కులు వారు చేయరు, చేసే వారిని చేయనీయకుం డా అడ్డుపడడం జరుగుతుందన్నారు. ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు పులివెందుల ఆర్టికల్చర్ హబ్ గా ఉందని ప్రతి మీటింగ్లలో ప్రస్తావిస్తుండడం జరుగుతుందన్నారు. అలాంటి ఆర్టికల్చర్ హబ్ గా ఉన్న పులివెందుల రైతాంగానికి నీళ్లు ఇచ్చేందుకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రైతులకు సాగునీ రు అందించాలన్నారు. ఏఈలు సంతోష్, చైతన్య, అనిల్, వైకాపా నాయకులు బలరామిరెడ్డి,బయపు రెడ్డి, బాబు రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మన్ లు చిన్నప్ప, రసూల్, జే సి ఎస్ ఇన్చార్జిలు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, వైకాపా నాయకులు రైతులు పాల్గొన్నారు.

## డి ఐజీ లను జగన్ బెదిరిస్తే భయపడతారా?

### తీవ్రమైన ఆందోళనలో వైసిపి అధినేత జగన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య

ప్రజాభూమి ఒంటిమిట్ట:



17:3,500 కోట్ల రూపాయల లిక్కర్ స్కాం లో తన ప్రధాన అనుచరుడు ఏ ఫోర్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించడంతో బెంబేలెత్తి పోయిన వైఎస్ఆర్సిపి అధినేత జగన్ రెడ్డి మానసిక ఆందోళన తీవ్రస్థాయికి చేరుకున్నారని మాజీ రాష్ట్ర డైరెక్టర్ కొమరా వెంకట నర్సయ్య ఆరోపించారు బుధవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ పోలీస్ డిఐజీ లపై అడ్డదిడ్డమైన ఆరోపణలకు దిగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. లిక్కర్ స్కాంలో తన చుట్టూ ఉన్న ఐఏఎస్ లు అడ్డంగా బుక్కై జైల్లో పడి ఉంటే వారి గురించి పట్టించుకోని జగన్ రెడ్డి నేడు మిథున్ రెడ్డికి ముందస్తు బెయిలు హైకోర్టు నిరాకరించడంతో, సీఐలు అక్రమ వసూళ్లు చేసి డీఐజీలకు చెల్లిస్తున్నారని, ఆ వసూలు చేసిన సొమ్మును డీఐజీలు చంద్రబాబుకు లోకేష్ కు పంపుతున్నారని నిరాధారమైన ఆరోపణలు చేసి పోలీసు వ్యవస్థను కించపరుస్తున్నారు. తన హయాంలో జగన్ రెడ్డి ఇదేవిధంగా వసూలు చేయించారా అని రాజంపేట నియోజవర్గం తెలుగుదేశం పార్టీ పక్షాన ప్రశ్నిస్తున్నారు. వ్యవస్థలను కించపరచడం ద్వారా లబ్ధి పొంది తద్వారా వైకాపా శ్రేణులను టిడిపి శ్రేణుల పైకి ఉసిగొల్పాలని ఒక దీర్ఘకాలిక కుటిల వ్యూహం ప్రకారం జగన్ రెడ్డి పోలీసు వ్యవస్థ పై తప్పుడు ఆరోపణ లు చేస్తున్నారన్నారు. లిక్కర్ స్కాం లో జగన్ రెడ్డి ఎడమ భుజమైన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అరెస్టయిన షాక్ నుండి బయటికి రాకముందే తన కుడి భుజమైన మిథున్ రెడ్డి అరెస్ట్ అయితే పరిస్థితి ఎలా ఉంటుందో అంచనా వేయలేని స్థితిలో జగన్ రెడ్డి పోలీసు వ్యవస్థ పై డిఐజి, సి ఐ ల పై తప్పుడు ఆరోపణలకు దిగడం వైకాపా దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు ఇటీవల విస్తృతంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో (అంతిమ లబ్ధిదారుడెవరు) అనే వార్తల సారాంశం తో , ఆత్మ రక్షణలో పడిన వైఎస్ఆర్సిపి పార్టీ తాము అధికారంలోకి వస్తే రప్ప రఫా, ఆడిస్తామంటూ బెదిరింపుల పర్వానికి దిగిందన్నారు. వైకాపా బెదిరింపులకు ఏమాత్రం జంకని టిడిపి వైఖరిని చూసి, ఇక లాభం లేదని పోలీసు వ్యవస్థపై అవినీతి ఆరోపణలకు దిగిందన్నారు. ఒకసారి తాను చేసిన ఈ తప్పుడు ఆరోపణలకు జగన్ రెడ్డి పార్టీ భారీ మూల్యమే చెల్లించుకోకు తప్పదని హెచ్చరించారు. ఇంతకంటే దారుణంగా తమ హయాంలో వాడుకొని వదిలేసిన వైసిపి నేడు కొత్తగా పోలీసు అధికారులు అవినీతికి పాల్పడుతున్నారంటూ బెదిరింపులకు దిగడాన్ని ప్రజాస్వామ్యవాదులు గ్రహిస్తున్నారన్నారు. తప్పక ఈ తప్పుడు ఆరోపణలను విద్యావంతులు ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రజాభూమి



## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ను సత్కరించిన టిడిపి నేతలు..

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్గా నూతనంగా ఎన్నికైనటువంటి మాలపాటి వెంకటరెడ్డిని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు మార్కాపురం మండల దళిత సామాజిక వర్గానికి చెందిన టిడిపి నేతలు కలిసి పూలమాలలతో దృశ్శాలవలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు బుదాల జాన్ డేవిడ్,టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాకం అబ్రహం, టిడిపి నేతలు సుబ్బారావు, రాజు, ఏసేబు, సంతోష్,మరి కొంత మంది టిడిపి నేతలు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి పై బురదజల్లే ప్రయత్నం గా అధికారుల తీరు మానాలి

ప్రజాభూమి మార్కాపురం



పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల నందు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పీవీ కృష్ణారావు పాఠశాలను సందర్శించి అక్కడి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పీవీ కృష్ణారావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లోని ఎమ్మెల్యే, మంత్రులు ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ఎక్కడ ఎటువంటి అవినీతి లేకుండా పాలించేందుకు ప్రయత్నిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం తమ చేతివాటం చూపుతూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా చేయడం హేయమైన చర్యని కృష్ణారావు అన్నారు. పాఠశాలలలో ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి పిల్లల భవిష్యత్తు కోసం విద్యార్థులకు మంచి విద్యను బోధిస్తూ, నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే అక్రమాలకు అలవాటుపడ్డ అధికారులు స్వలాభం కోసం చిన్నారుల జీవితాలను నాశనం చేయడం సమంజసం కాదని హెచ్చరించారు. ఆరోపణల నేపథ్యంలో జరిగిన అధికారులు తమ తీరును మార్చుకోవాలని పదేపదే చెప్తున్నప్పటికీ మారకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు. విద్యా కమిటీ చైర్మన్ కలుపుకొని విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కోరారు..

## పట్టణంలో స్పీడ్ బ్రేకర్లు తొలగించారు పునరుద్ధించడం మరిచారు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల రహదారి ప్రమాదాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా స్కూళ్ల సమీపాలు, జన సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వాహనదారులు వేగంగా ప్రయాణించడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి.ఇటీవల కాలంలో డిప్యూటీ సీఎం మార్కాపురం పట్టణాని కి వచ్చిన సందర్భంగా సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు స్పీడ్ బ్రేకర్లు తొలగించారు మరల తిరిగి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం ఊహిస్తున్నారు ఇటీవల కాలంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో యువకులు బైక్ రీడింగ్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లను పునరుద్ధించాలని ప్రజలు వేడుకుంటున్నారు

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

### వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసులు హెచ్చరిక

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలోని శ్రీగాయత్రి ట్రేడర్స్, ఓం సాయి ట్రేడర్స్, శ్రీ భాగ్యలక్ష్మి ఆగ్రో ఏజెన్సీస్ ఎరువులు,పురుగుమం దులు మరియు విత్తనాల షాపులను రాష్ట్రస్థాయి బృందము సహాయ వ్యవసాయ సంచాలకులు టి శ్రీనివాసరావు దుకాణాదారులకు హెచ్చరించడం జరిగింది. దుకాణాలు గోదాముల్లో నిలువలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు, విత్తనాలు మరియు పురుగుమందులను రైతులకు విక్రయించాలని దుకాణ యాజమాన్లకు సూచించారు. విక్రయించిన టువంటి మందులు, విత్తనాలకు తప్పనిసరిగా రసీదులను ఇవ్వాలన్నారు. దుకాణాల్లో ధరల పట్టిక ఏర్పాటు చేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోబడును అని సూచించారు. విత్తనాలు కొన్నటువంటి రైతులకు ఇచ్చేటువంటి రసీదులో దుకాణ యజమాని సంతకం మరియు రైతు సంతకం తప్పనిసరిగా ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు. నకిలీ విత్తనాలను విక్రయించి రైతులను మోసగించే వారిని ఉపేక్షించేది లేదన్నారు. విజిలెన్స్ సీఐ షేక్ సుభాని , మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ , మార్కాపురం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి భాయ్ పాల్గొన్నారు.

## చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞత తెలిపిన లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు

ప్రజా భూమి, రామచంద్రపురం



ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడుగా నియమితులైన పసపాల సుధాకర్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం విజయవాడలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని కలసి ఆయన జిల్లా పార్టీ లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో పార్టీ పటిష్టతకు కృషి చేయడంతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తల మీద పెట్టే తప్పుడు కేసులపై న్యాయపరంగా కోర్టుల్లో తాను పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కోర్టు నుంచి హైకోర్టు వరకు న్యాయపరమైన సలహాలతో పాటు కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులుపై పోరాడుతానని వెల్లడించారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కూడా హైకోర్టులో న్యాయవాధిగా పనిచేస్తున్న సుధాకర్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందించే సేవలను గుర్తించి కీలక పదవిని అప్పగించడం జరిగిందని, ఇకపై మరింతగా సేవలు అందించాలని కోరారు

## రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ శ్రీనివాసరాజు ను కలిసిన దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేముల



జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాసరాజు ను పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాజంపేట లోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం శ్రీనివాసరాజు ను దాసరి రవిశంకర్ కలిసి జనసేన పార్టీ బలోపేతం పై వారు ఇరువురు చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి కమిటీలు వేస్తే రాబోయే కాలంలో జనసేన పార్టీ బలోపేతం అవుతుందని వారు తెలిపారు. ఈ కమిటీ సమావేశాల ద్వారా పార్టీ కార్యకలాపాలపై పరస్పర అవగాహన పెరుగుతుందని, తద్వారా జనసేన పార్టీ మరింత బలోపేతం అవుతుందని వారు చర్చించుకున్నట్లు తెలిపారు.

## చంద్రబాబుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం.రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

### జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి 25 ఏళ్లు వెనక్కు. హిందూపురం ఎంపీ పార్థసారథి.

ప్రజాభూమి,లేపాక్షి





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బిసల మానేపల్లిలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం టిడిపి కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ, 2014లో ఆంధ్ర రాష్ట్రం విడిపోయిన తరువాత అమరావతి రాజధానిగా రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయడం జరిగిందన్నారు. ఎలాంటి ఆదాయ వనరులు లేని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి చంద్రబాబు నాయుడు విశేష కృషి చేయడం జరిగిందన్నారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో వైకాపా పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన జగన్మోహన్ రెడ్డికి ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేని స్థితికి వైకాపా వచ్చిందని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు మైనారిటీ సామాజిక వర్గం కలిగిన చంద్రబాబుకు అన్ని వర్గాల వారు తోడుగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించడం హర్షదాయకం అన్నారు. అప్పుల రాష్ట్రంగా ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి అనంతంగా జరిగిందన్నారు. గత టిడిపి పాలనలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు కియా కార్ల కర్మాగారాన్ని తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించారన్నారు. హిందూపురం నియోజకవర్గం నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు పై ఉన్న నమ్మకంతోనే పలు కార్పొరేట్ సంస్థలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు చంద్రబాబు,పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారధి మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రం దివాలా తీసింది అన్నారు. 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు ప్రజలకు మిగిల్చిన ఘనత వైయస్ జగన్ కే దక్కిందన్నారు. ఎన్డీఏ పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష హోదా లేని వైకాపా నేత ఎన్డీఏ ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి 20 సంవత్సరాల వెనక్కి వెళ్ళిందన్నారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే బాలకృష్ణ తోనే సాధ్యమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, నియోజకవర్గ రాజకీయ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, అధికార కార్యదర్శి వీరయ్య, పిఏ బాలాజీ, టిడిపి నాయకులు ఆనంద్ కుమార్, సిరి వరం కృష్ణప్ప, రామాంజనమ్మ, మాలక్క, ప్రభాకర్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, రమేష్, షేక్షావలి, గంగాధర్, నియోజకవర్గ నాయకులు నాగరాజు, బేవినహల్లి ఆనంద్, ఆర్ ఎం ఎస్ షఫీ, పరిమళ, జె వీ అనిల్ కుమార్, వెంకటేష్,మంగేష్, వెంకటలక్ష్మి లతోపాటు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమ్మె నోటీస్ అందజేసిన ఏఐటీయూసీ -ఏడు నెలల జీతాలు చెల్లించాలని డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గొల్లపల్లి తాగునీటి పథకం యూనియన్ ఏఐటియూసి ఆధ్వర్యంలో పెండింగ్ జీతాలు చెల్లించాలని బుధవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, జిల్లా కోశాధికారి డి.బాబు మాట్లాడుతూ, గొల్లపల్లి తాగునీటి పథకం కార్మికులు జీతాలు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గత నాలుగు నెలలుగా తమ సమస్యలను మున్సిపల్ కమిషనర్, అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసి నిరసనలు ద్వారా తెలియజేశామని తెలిపారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఆగస్టు 1వ తేదీ నుండి హిందూపురం పట్టణానికి నీటిని బంద్ చేసి సమ్మె కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమ్మె విధిలేని పక్షంలో కార్మికులు జీతాలు ఏడు నెలల నుండి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే ఈఎస్ఐ, పిఎఫ్ సంవత్సరం నుండి చెల్లించడం లేదని, ప్రతినెలా సక్రమంగా జీతాలు చెల్లించాలని, తమను ఆప్కాస్ నందు చేర్చాలని, కొట్నూరు పంప్ హౌస్ వద్ద రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారని కార్మికులు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. అదే విధంగా కార్మిక చట్టం ప్రకారం ముందస్తుగా సమ్మెకు సంబంధించి 14 రోజులు ముందే సమ్మె నోటీసు అందించడం జరిగిందని, అంతలోపు సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె కొనసాగుతుందని తెలిపారు. అప్పటివరకు పంప్ హౌస్ ల వద్ద దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రమేష్, కార్యదర్శి రాజు, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఉమేష్, నాగరాజు, సహాయ కార్యదర్శిలు టీ. ఆదినారాయణ,తబ్జుల్, కమిటీ సభ్యులు మంజునాథ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## సౌరశక్తిలో మహిళల కీలక పాత్ర-మోడల్ గ్రామానికి ఒక కోటి రూపాయలతో ప్రోత్సాహం

### -కాలుష్య రహిత మోడల్ గ్రామాల దిశగా అడుగులు

### -రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాభూమి, హిందూపురం టౌన్







సౌరశక్తిలో మహిళలే కీలక పాత్ర పోషించాలని, కాలుష్య రహిత మోడల్ గ్రామాల దిశగా అడుగులు వేయడానికి మహిళలు ముందడుగు వేయాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖా మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంయుక్తంగా పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని జేవీస్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన సబ్సిడీ పథకం పై అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తో కలిసి మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, పీఎం సూర్య ఘర్ పథకంలో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమన్నారు. ఒక కోటి ఇళ్ల మీద రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏ గ్రామంలో అయితే వేగంగా అన్ని ఇళ్ళ మీద రూఫ్ టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకుంటే ఆ గ్రామానికి ఒక కోటి రూపాయల ఫండ్ ను అందిస్తామన్నారు. దీంతో ఆ గ్రామాన్ని అన్ని విధాలా సమగ్రాభివృద్ధి చేసి ఒక మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకు ప్రభుత్వ సబ్సిడీ ఇస్తుందని, బ్యాంకులు రుణ సౌకర్యాన్ని అందిస్తాయని తెలిపారు.మహిళలు ఆర్థికంగా బాగుపడితే ఆ కుటుంబంతో పాటు ఆ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళల్లో ఆర్థిక స్వావలంభన పెంపొందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందన్నారు. ఇప్పటికే అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పేదలకు రూ.5లకే భోజనం అందిస్తున్నామన్నారు. అర్హులైన వారందరికీ రూ.4 వేల చొప్పున పెన్షన్లు అందిస్తున్నామని చెప్పారు. చెప్పిన మాట ప్రకారం తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నామని, వచ్చే ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నారని చెప్పడానికి ఈ ప్రాంతంలో ఏర్పాటు అయిన పరిశ్రమలే నిదర్శనమన్నారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల మీద రూఫ్ టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకుని పర్యావరణాన్ని కాపాడాలన్నారు. సోలార్ ఏర్పాటు వల్ల విద్యుత్తు బిల్లు తగ్గుతుందని తెలిపారు. 3 కిలోవాట్ల సోలార్ ను ఏర్పాటు చేసుకుంటే రూ.2.10 లక్షలు అవుతుందని, ఇందులో పొదుపు సంఘాల్లో ఉన్న మహిళలకు రూ.1.12 లక్షలు బ్యాంకు రుణాన్ని అందిస్తుందని, సబ్సిడీ రూ.70 వేలు వస్తుందన్నారు. లబ్దిదారుని వాటా కేవలం రూ.20వేలు మాత్రమే అన్నారు. ఇంటి వాడుకకు పోగా మిగిలిన సౌర విద్యుత్తును ప్రభుత్వానికి అమ్ముకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా "రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి ..విద్యుత్తు బిల్లు తగ్గించుకోండి" అనే బ్రోచర్ ను విడుదల చేశారు.ఇప్పటికే తమ ఇళ్ల మీద రూఫ్ టాప్ సోలార్ ను ఏర్పాటు చేసుకున్న వారికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, పెనుకొండ ఆర్డీవో ఆనంద్ కుమార్, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున, డిఆర్డీఏ పీడి నర్సయ్య, డీపీవో సమత, ఎస్పీడిసిఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, తో పాటు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని సత్కరించిన గంగుడు పల్లి పంచాయతీ ప్రజలు..!

ప్రజాభూమి, చంద్రగిరి:



తుడా చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాలర్స్ దివాకర్ రెడ్డి ని గంగుడుపల్లి గ్రామపంచాయతీకి చెందిన వాసుదేవ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, దేవరాజు రెడ్డి, చెంగారెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీపతి రెడ్డి, గురువారెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు డాలర్స్ దివాకర్ రెడ్డి ని శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా శ్రేయోభిలాషి దివాకర్ రెడ్డి తుడా ఛైర్మెన్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. యువకుడు, ఉత్సాహవంతుడు అయిన దివాకర్ రెడ్డి హయాంలో తిరుపతి నగరం మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానంకుహుండివచ్చినఆదాయం రూ"816473/- లు..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానము నందు 26-03-2025వ తేది నుండి 16-07-2025వ తేది వరకు (112రోజులు) భక్తులు హుండీలు ద్వారా సమర్పించిన కానుకలు దేవదాయ ధర్మదాయ శాఖ, తిరుపతి డివిజను తనికీదారు పి. ఫణిరాజశయన పర్యవేక్షణలోబుధవారం చంద్రగిరి సప్తగిరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, చంద్రగిరి పోలీసులు, చంద్రగిరి రెవిన్యూ శాఖ సిబ్బంది, ఆలయ సిబ్బంది మరియు ఉత్సవకమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి మరియు ఉత్సవకమిటీ సభ్యుల సమక్షములో లెక్కించగా రూ"8,16,473/-లువచ్చినట్లుఆలయ కార్యనిర్వహణాధికారి కె. మమత తెలియజేశారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.
and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641,
Cell :9110780469/ 9502116677